


నిజాలు నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి

- సర్దార్ వల్లభాయ్ పటేల్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 99 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (18-06-2022) | పేజీలు : 08

## జనసేనాని బాట.. కుటుంబ సభ్యుల చేయూత



- కౌలు రైతుల భరోసా యాత్ర ప్రత్యేక నిధికి రూ.35 లక్షలు విరాళం
- జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని కలిసి చెక్కులు అందించిన కుటుంబ సభ్యులు

**అమరావతి, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కుటుంబం మరోసారి పెద్ద మనసు చాటుకుంది. సాగు నష్టాలు, అర్థిక ఇబ్బందులతో బలవన్మరణాలకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబాలకు అండగా ఉండాలనే సదుద్దేశంతో రూ. 35 లక్షలు విరాళం అందించారు. సోమవారం పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి ఈ మొత్తాన్ని కౌలు రైతుల భరోసా యాత్ర ప్రత్యేక నిధికి అందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ. "మేము. ఇంట్లో ఎప్పుడు కూడా రాజకీయాలు గురించి మాట్లాడుకోం.. కుటుంబ సభ్యులుగా రాజకీయాల్లో నేను ఉన్నత స్థానానికి వెళ్లాలని కోరుకుంటారు తప్ప... రాజకీయాల గురించి నాతో చర్చించరు. జనసిన పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర చూసి, ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతు కుటుంబాల దయనీయ స్థితి గురించి తెలుసుకొని కదిలిపోయారు. వారి బిడ్డల భవిష్యత్తుకు ఎంతోకొంత అండగా ఉండాలనే సదుద్దేశంతో ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించారు. కథానాయకులు వరుణ్ తేజ్ రూ.10 లక్షలు, సాయిధరమ్ తేజ్ రూ.10 లక్షలు, వైష్ణవ్ తేజ్ రూ.5 లక్షలు, నిహారిక రూ.5 లక్షలు అందించారు. వీళ్ళు రాజకీయంగా తటస్టంగా ఉంటారు. రైతుల కష్టాలకు చలించిపోయారు. వీరిలో సేవా దృక్పథం ఉంది. సాయిధరమ్ తేజ్ ఇప్పటికే వృద్ధాశ్రమాన్ని నిర్మించాడు. ఓ పాఠశాలకు తన వంతు అండగా నిలిచి సేవ చేస్తున్నాడు. వరుణ్. తేజ్, వైష్ణవ్ తేజ్ ఇప్పటికీ పలు స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక తోడ్పాటు ఇస్తూ సామాజిక సేవల్లో భాగమవుతున్నారు. ఈ క్రమంలోనే ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాల స్థితిగతులు, వారి బిడ్డలు చదువులకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని స్పందించారు. వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. మా అక్క విజయదుర్గ, వారి పిల్లలు సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, అన్నయ్య నాగబాబు, వదిన పద్మజ, వారి పిల్లలు వరుణ్ తేజ్, నిహారిక, చెల్లెలు డాక్టర్ మాధవి, బావ డాక్టర్ పి.ఎస్.రాజు, పెదనాన్న అబ్బాయి ప్రముఖ టీవీ నిర్మాత శ్రీనాథ్ పెద్ద మనసుతో ఆర్థిక సాయం అందించారు. వారందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. రాష్ట్రవ్యాప్తంగా రైతు కుటుంబాలకు అండగా నిలిచేందుకు స్పందించి ముందుకు వస్తున్నారు. ఈ మధ్య ఒక చిన్న పాప తాను దాచుకున్న కెడ్డీ బ్యాంకును తీసుకొచ్చి నాకు ఇచ్చింది. ఆ చిన్నారి తల్లిదండ్రులకు కూడా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అన్నారు.

**కలసికట్టుగా ముందుకు రావడం గొప్ప విషయం : నాదెండ్ల మనోహర్**

సాగు నష్టాలతో అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకొని సర్వం కోల్పోయిన కౌలు రైతుల కుటుంబాల కోసం నిలబడాలనే గొప్ప ఉన్నత ఆశయంతో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులు ముందుకు రావడం గొప్ప విషయమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. కేవలం

## సీఎం గారూ పర్చూరు రండి...

## కౌలు రైతుల కన్నీటి వేదన తెలుస్తుంది

- జనసేన కౌలు రైతుల భరోసా సభకు ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా ఆహ్వానం.
- కౌలు రైతుల చట్టాన్ని వైసీపీ నిర్వీర్యం చేసింది
- కౌలు రైతుల ఆత్మహత్యలను అవహేళన చేసిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి.
- పవన్ కళ్యాణ్‌ని చూస్తే ఈ ముఖ్యమంత్రికి భయం వేస్తోంది
- 19న పర్చూరు కౌలు రైతుల సభను జయప్రదం చేయండి
- గుంటూరులో విలేకర్ల సమావేశంలో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**ప్రకాశం, (జనస్వరం) :** "ముఖ్యమంత్రి గారు... మాతో కలిసి 19వ తేదీన పర్చూరు రండి... జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కౌలు రైతుల భరోసా యాత్రకు మీకు మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నాం. అక్కడకు వస్తే మీ కళ్లరా కౌలు రైతులు ఎంత మంది ఆత్మహత్యలు చేసుకున్నారో.. వారి కుటుంబాలు ఇంటి పెద్దను కోల్పోయి ఏ విధంగా వేదన అనుభవిస్తున్నారో స్వయంగా తెలుసుకోవచ్చు. ప్రభుత్వ తీరుపై రైతు కుటుంబాల కడుపు మంటను కళ్ళారా చూడొచ్చు' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చెప్పారు. పర్చూరు సభకు సీఎం జగన్ రెడ్డికి ఆహ్వానం పలికారు. గుంటూరు నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ఎక్కడికి వెళ్లినా 15 వందల మంది పోలీసులను సెక్యూరిటిగా పెట్టుకొని పర్యటనలకు వెళ్లే జగన్ రెడ్డికి పేదల కష్టాలు ఏం తెలుస్తాయి... రైతుల ఆవేదన ఏం పడుతుంది...? ఎవరూ ఊహించని విధంగా రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యలు జరిగాయి. ఆ రైతుల కుటుంబాలను ఆదుకునేందుకు ముందడుగు వేస్తూ పవన్ కళ్యాణ్ రూ.5 కోట్లను ప్రత్యేక నిధికి జమ చేశారు. దీనికి నేతలంతా ముందుకొచ్చి తమ వంతుగా సాయం చేయడంతో పాటు, విదేశాల నుంచి సైతం కొందరు పార్టీ సానుభూతిపరులు విరాళాలు ఇచ్చారు. ఇప్పటికే మూడు జిల్లాల్లో కౌలు రైతుల భరోసా యాత్రను మొదటి విడత పూర్తి చేశాం. 19వ తేదీన నాలుగో జిల్లాగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బలవన్మరణాలకు పాల్పడిన 76 మంది కౌలు రైతుల కుటుంబాలను ఆదుకునేందుకు, ఒక్కో కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం

## ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

- పొత్తులు, అభ్యర్థులు, కమిటీల నియామకం గురించి అధ్యక్షులు పవన్ కల్యాణ్ చూసుకుంటారు
- పార్టీ బలోపేతం గెలుపు కోసం ఐక్యతతో పని చేయాలి
- స్థానిక ప్రజా సమస్యలు పరిష్కారం చేసి ప్రజల అభినందనలు ఓటు రూపంలో బ్యాలెట్ బాక్సులో వేయించుకోగలగాలి
- జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు



**అమరావతి, (జనస్వరం) :** పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో జనసేన పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర మహిళలు, జనసైనికులు, నాయకులు సాధ్యమైనంత వరకూ ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి అవి పరిష్కారం అయ్యేలా పని చేయాలని స్పష్టం చేశారు. బుధవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో నాగబాబు మాట్లాడారు. స్థానికంగా, సామాజికంగా పలు సమస్యలు నాగటాబు దృష్టికి తీసుకురాగా – ఆయన స్పందిస్తూ జనసైనికులుగా మనమంతా పార్టీ బలోపేతం కోసం, పార్టీ గలుపు కోసం పని చేయాలని సూచిందారు. మన లక్ష్య సాధన దిశ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ చెదరనివ్వకూడదని చెప్పారు. బాలా ఇబ్బందులను, అన్ని అవరోధాలను దాటుకొని మనం ఈ స్థితి వచ్చామని



# అగ్నిపథ్ పథకం అంటే ఏమిటి ? లాభమా ?? నష్టమా ???

కేంద్రం సైన్యంలో చేరాలని దేశ సేవ చేయాలని ఉన్న వారి కోసం అగ్నిపథ్ అనే నియామక ప్రక్రియని తీసుకొని వచ్చింది. మోడీ ఏమీ చేసినా వ్యతిరేకం అనే ప్రతిపక్షాలు దీన్ని కూడా తీవ్రంగా విమర్శలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు ఇప్పుడే కాదు కాశ్మీర్ కి ఆర్టికల్ 370డీ రద్దు చేసి కాశ్మీర్ ను భారత్ లో కలిపిన కూడా దేశ వ్యాప్తంగా గొడవలు చేశాయి.




**అసలు అగ్నిపథ్ వల్ల ఉపయోగం ఎంటో చూద్దాం**

ఇజ్రాయిల్ లాంటి దేశాల లో 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తి సైన్యంలో మూడు నాలుగు ఏళ్ళు పని చేయాలి. అలా ఉండటం మూలంగానే ఇజ్రాయిల్ లాంటి దేశాలలో 100 శాతం దేశ భక్తులు ఉంటారు. ఇజ్రాయిల్ చుట్టూ మొత్తం ముస్లిం దేశాలు ఉన్నా కూడా ఇజ్రాయిల్ వైపు కన్నెత్తి కూడా చూడలేవు. ఎందుకంటే ఆ దేశంలో ప్రతి వ్యక్తి సైన్యంలో పని చేసి బయటకు రావడం మూలంగా అందరూ దేశం కోసమే పని చేస్తారు. ఇప్పుడు మన దేశంలో ప్రవేశ పెట్టిన అగ్నిపథ్ కూడా అటువంటిదే. 18 ఏళ్ల నుండి 21 ఏళ్ల యువకులకు సైన్యంలో తీసుకొని ఎంపిక అయిన వారికి 6 నెలలు ట్రైనింగ్ ఇచ్చి నెలకు 30వేల నుండి 40వేల రూపాయల జీతం ఇస్తారు. 4 ఏళ్ల తరువాత వారిలో సామర్థ్యం, ప్రతిభని బట్టి 25 శాతం మందిని వారు మళ్ళీ అప్లై చేస్తే శాశ్వతంగా సైన్యంలోకి తీసుకుంటారు. 4ఏళ్లు నిండిన వారికి 12 లక్షల రూపాయలు, సర్టిఫికేట్ ఇచ్చి గౌరవంగా పంపిస్తారు. 4 ఏళ్ల కాలంలో 12 లక్షల రూపాయల సంపాదన లభిస్తుంది. క్రమశిక్షణ గల వీరులుగా సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. తదుపరి చదువుల కోసం బ్రిడ్జింగ్ కోర్సును ఆఫర్ చేస్తుంది. ఈ మొత్తంపై ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది. ప్రస్తుతం అబ్బాయిలకు మాత్రమే అవకాశం ఇస్తున్నారు. అనంతరం అమ్మాయిలకు కూడా ఈ అవకాశం ఇస్తామని చెబుతున్నారు. అర్హతలను బట్టి ఆర్మీ, వైమానిక దళం, నేవీలో పని చేయవచ్చు. సైన్యంలో ఉండగా ఎలా చనిపోయినా 48 లక్షల జీవిత బీమా ఉంటుంది. ఈ ఇన్సూరెన్స్ కోసం అభ్యర్థులు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. విధి నిర్వహణలో చనిపోతే 44 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అదనంగా చెల్లిస్తారు. సైన్యంలో ఉండగా శారీరక వైకల్యం సంభవిస్తే పరిహారం అందిస్తారు. వైకల్యం 100 శాతం ఉంటే 44 లక్షలు, 75 శాతమైతే 25 లక్షలు, 50 శాతమైతే 15 లక్షల రూపాయల పరిహారం ఇస్తారు. ఉద్యోగం పొందాలనుకునే వారికి కూడా ఈ నాలుగేళ్ల సర్వీస్ చాలా హెల్ప్ అవుతుంది. ఈ సర్వీస్‌లో పాల్గొన్న యువతకు సీఏపీఎఫ్, రాష్ట్ర పోలీసుల నియామకాల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అలానే ఇతర రంగాలలో కూడా వారికి అనేక అవకాశాలను కేంద్రం కల్పిస్తుంది. ఇలా వారి భవిష్యత్తు చాలా సురక్షితంగా ఉంటుంది. అగ్నిపథ్ పథకం వల్ల రెజిమెంటల్ వ్యవస్థలో ఎలాంటి మార్పు ఉండదు. నిజానికి ఈ పథకం వల్ల అగ్నివీరులలో అత్యుత్తమమైన యువత సెలెక్ట్ అవుతారు. తద్వారా సాయుధ బలగాల బృందం సమన్వయాన్ని మరింత పెంచినట్లు అవుతుంది. కేంద్ర ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంటూ అగ్నిపథ్ పథకంలో చేరి 4 సంవత్సరాల తర్వాత బయటకు వచ్చే వారికికోస్ట్ గార్డ్స్, డిఫెన్స్ సివిల్ పోస్టులు సహరక్షణ శాఖ పరిధిలోని 16 సంస్థల్లో ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్లు ఇస్తామని తెలిపారు.

18 ఏళ్ల నుండి 21 ఏళ్లలో ఖాళీగా ఉండే యువత చెడుదారులకు వెళ్లకుండా సైన్యంలో చేరితే మంచి వాడుగా ఉంటాడు. దేశ భక్తుడు అవుతాడు. 18 ఏళ్ల నుండి 21 ఏళ్ల మధ్యలో మంచి సంపాదన పరుడు అవుతాడు. బాధ్యత గల పౌరుడు అవుతాడనే మంచి ఉద్దేశంతో ఈ పథకం పెట్టారు. జాబ్ లు రాక 30 ఏళ్ల వరకు వేచి చూసే కంటే ఈ పథకం బాగానే ఉంది కదా. అలాగే 4 ఏళ్లు పూర్తిగా సైన్యంలో పని చేసిన వారిని అన్ని ప్రైవెట్ కంపెనీలు తీసుకుంటాయి. లేదా ప్రభుత్వం ఇచ్చే 12 లక్షలతో ఏదైన వ్యాపారం చేసుకోవచ్చు. ముద్రా లాంటి లోన్స్ లభిస్తాయి. ప్రతిపక్షాల భయం ఎంటి అంటే యువత ఇలా సైన్యంలో జాయిన్ అయితే వారికి ఎవ్వరూ ఓటు వేయరు. వారు ఇచ్చే బీర్, బిర్యానీ, డబ్బులకు సైన్యంలో పని చేసిన వచ్చిన వాడు ఎవ్వరూ ఆశ పడి ఓటు వేయరు. అయిన బస్సులు, రైలు తగల బెట్టే వారు ప్రభుత్వ ఆస్తులు తగలబెట్టే వారు సైన్యంలోకి ఎలా వెళ్తారు. దేశ భక్తుడు ఎలా అవుతాడు అని ప్రభుత్వం అంటోంది. నిజానికి పోరాటం చేస్తున్న నిరుద్యోగులు అందరూ కొన్ని రాజకీయ పార్టీల ప్రమేయానికి ఆకర్షితమై వారు చెప్పినట్లుగా విని ఈ పథకాన్ని వ్యతిరేకిస్తున్నారు. నిజంగా సైన్యంలో పని చేయాలనుకునే వ్యక్తులు దేశ సంపదను, దేశ ప్రజలను కాపాడుతారు. సికింద్రాబాద్ లో రైల్వే ఆస్తులను తగలబెట్టడం అంటే ప్రజల ఆస్తులను, దేశ ఆస్తులను తగలబెట్టినట్లే. దేశ ఆస్తులను ఇపుడే కాపాడలేని వారు ఇక సైన్యంలో చేరి దేశానికి ఏం సేవ చేద్దామని అనుకుంటున్నారు. వారు నిజంగా తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి అనుకుంటే శాంతియుతంగా చేయొచ్చు. ఇలా ప్రయాణీకులను ఇబ్బంది పెట్టి, ఆస్తులను ధ్వంసం చేయడం వల్ల వారి క్రమశిక్షణారాహిత్యం కనిపిస్తోంది. తక్కువ కాలంలో దేశానికి సేవ చేసి, స్వంతంగా పారిశ్రామికంగా ఎదగాలనుకునేవారికి ఇదొక గొప్ప అవకాశం.

- Written By

జమ్ము సాయి కళ్యాణ్


ట్విట్టర్ ఐడి : @kalyan_sj

---

# కౌలు రైతుల కష్టాలు, ఆవేదన, బాధలు

ఎడిటోరియల్

రైతు.. ఎండనక, వాననక, అప్పుచేసి, పుస్తెలమ్మి, రెక్కలు ముక్కలు చేసి ఆరుగాలం శ్రమించి, ప్రపంచానికి తిండి పెట్టే దేవుడు. కనీసం మనిషిలాగ కూడా గుర్తించడం లేదనుకోండి అది వేరే విషయం. అలాంటి రైతుల గురించి క్లుప్తంగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. దేశం లో రైతులు రెండు రకాలు. 1. రైతులు 2. కౌలు రైతులు. కాస్తో, కూస్తో సొంత పొలం ఉన్న వాళ్ళు రైతులు. ఏ పొలం లేకుండా జమీందారులు, భూస్వాముల దగ్గర పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసే వాళ్ళు కౌలు రైతులు. వీరు ఒక నిర్దిష్ట కాలానికి ఆ పొలాన్ని డబ్బులు ఇచ్చో, పంటలో వాట ఇచ్చో ఆ పొలాన్ని కౌలుకు తీసుకుంటారు. కౌలు రైతులకు శాశ్వతంగా పంట భూమి ఉండదు కాబట్టి వారికి కేంద్ర ప్రభుత్వం నుండి గానీ, రాష్ట్ర ప్రభుత్వం నుండి లబ్ధి చేకూర్చే చాలా సహాయాలు రావు. వాటిల్లో ప్రభుత్వ నుండి వచ్చే రైతు భరోసా, సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ, వరదలు లాంటి ప్రకృతి విపత్తులు వచ్చినపుడు పంట నష్ట పరిహారం, పంట భీమా లాంటివి ఏవి రావు. ఎందుకంటే అవన్నీ శాశ్వత హక్కు ఉన్న వారికే వస్తాయి. కౌలు రైతులకు రావు. వీటికి పరిష్కారం కోసం 2019 సెప్టెంబర్ 23న జీఓ 410 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. ఆ చట్టం ప్రకారం.. కౌలు రైతులకు సీసీఆర్‌సీ (Crop Cultivator Right Card) కార్డు ఇస్తారు. ఈ చట్టం ప్రకారం సీసీఆర్‌సీ కార్డ్ ఉన్న రైతులకు పైన పేర్కొన్న రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ




లాంటివి అన్నీ అందుతాయి. కానీ ఈ కార్డ్ పొందాలంటే ఆ భూమి యాజమాన్యం ఎవ రైతే ఉన్నారో వాళ్ళు సంతకం చెయ్యాలి. చాలామంది యజమానులు సంతకాలు చేయడం లేదు. ఇప్పటి దాకా ప్రభుత్వం 9.4 శాతం సీసీఆర్‌సీ కార్డులు మాత్రమే ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్రికల్చర్ వెబ్సైట్ లో 2017-18 లెక్కల ప్రకారం దాదాపు 15.36 లక్షలమంది కౌలు రైతులు ఉన్నారు. రైతు స్వరాజ్య వేదిక లెక్కల ప్రకారం దాదాపు 24 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. ప్రస్తుత ఏపీ ప్రభుత్వం లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఉన్న కౌలు రైతుల సంఖ్య 5.22 లక్షలు మాత్రమే. ఈ వివరాలు స్కోచ్ అవార్డ్ ల కోసం ఏపీ ప్రభుత్వం పంపిన అధికారిక లెక్కల్లో ఉంది. ఇప్పుడు ఈ చట్టం ప్రకారం సీసీఆర్‌సీ కార్డ్ ఉన్న రైతులకు మాత్రమే పైన పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం నుండి గానీ, రాష్ట్ర ప్రభుత్వం నుండి లబ్ధి చేకూర్చే చాలా సహాయాలు వస్తాయి. వాటిల్లో రైతు భరో సా, సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్పుట్ స బ్సిడీ, వర దలు లాం టి ప్రకృతి వివత్తులు వచ్చినపుడు పంట నష్ట పరిహారం, ఎ ం ట బీ. వ ా లాంటివి వస్తాయి. వి ం గ తా వా రి క ి రావు. దీని వలన చాలామంది కౌలు రైతులు నష్టపోతున్నారు. సొంత పొలం ఉండి వ్యవసాయం చేసే రైతులకే నష్టాలు వస్తుంటే, కౌలుకు తీసుకుని మరీ వ్యవసాయం చేస్తున్న రైతులు మరింత నష్టపోతున్నారు, ఆత్మహత్య చేసుకుంటున్నారు. మన రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చాలా ఎక్కువ. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 2019లో 1918 మంది రైతులు, 2020లో 889 మంది రైతులు ఆత్మహత్య చేసుకుని మరణించారు. ఇది అధికారిక లెక్కలు మాత్రమే కానీ దాదాపు 4200పైచిలుకు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. జీఓ 43 ప్రకారం ఆత్మహత్య చేసుకున్న రైతులకు, కౌలు రైతులకు 7 లక్షలు పరిహారం ప్రభుత్వం ఇవ్వాలి. 2019లో 1029, 2020 లో 889 మొత్తం 1918 రైతులు రెండేళ్లలో ఆత్మహత్య చేసుకున్నారు. 1918X700000 =1342600000 అంత ఇవ్వాలి. ఇచ్చారా? ఎంతమందికి ఇచ్చారు? దేశం లోనే మన రాష్ట్రం రైతుల ఆత్మహత్యల్లో 3 స్థానంలో ఉంది. అప్పుల్లో కూరుకుపోయి, ప్రభుత్వాల నుండి సహాయాలు, సబ్సిడీలు అందక చనిపోతున్న కౌలు రైతులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా జనసేనపార్టీ ఉంటోంది అనడంలో ఆశ్చర్యం లేదు.

జనసేనపార్టీ అధినాయకుడు మొదలు పెట్టిన గొప్ప కార్యక్రమమే "జనసేన రైతు భరోసా యాత్ర". ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను, వారి పిల్లలను చూసి చలించిన పవన్ కళ్యాణ్ గారు వారి చదువులకు, పేద తల్లిదండ్రులకు, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి తన కష్టార్జితాన్ని 3000 మంది కౌలు రైతుల కుటుంబాలకు రూ. 1 లక్ష చొప్పున సాయం చేస్తూ అండగా నిలుస్తున్నారు. ఓ ప్రభుత్వం చెయాల్సి పని, నిజానికి బాధ్యతను పవన్ కళ్యాణ్ చేస్తున్నారు. అంత గొప్ప సాయం గురించి తప్పుగా మాట్లాడ్డం వైసీపీ నాయకులకే చెల్లింది. చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఇంతవరకు సాయం చెయ్యలేదు. కనీసం గుర్తించని వాళ్ళు కూడా ఉన్నారు. ఇది ప్రభుత్వ పనతీరుకి ఉదాహరణ 3500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశారు కదా... ఏమైంది అది? అది ఉపయోగించి కరోనా లాంటి సమయాల్లో మద్దతు ధర ఇచ్చి ఉంటే రైతులకు ఊరటగా ఉండేది. ఆత్మహత్యలు తగ్గి ఉండేవి. ఇవన్నీ ఎందుకు చేయలేదు? ఆ డబ్బులన్నీ ఏమయ్యాయి? తన తండ్రి జన్మదినాన్ని రైతుల దినోత్సవంగా జరిపే జగన్ రెడ్డి 12-13 లక్షల మంది కౌలు రైతులును ఎందుకు గుర్తించడం లేదు? 5.22 లక్షల మందికి మాత్రమే ఎందుకు ఇస్తున్నారు? ఇదేనా ఒక సీఎం ఇచ్చే భరోసా? నిజానికి ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం రైతుల ఆత్మహత్యలను ఆపడం. దాని తగ్గట్టు కృషి చేయడం కానీ వైసీపీ ప్రభుత్వం అవేమీ చెయ్యడం లేదు. నేరుగా లక్ష కోట్లు ప్రజలకు, రైతులకు వేశాం అని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి ఎందుకు రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు?

ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న వైఖరి ఫలితమే క్రాప్ హాలిడే. మద్దతు ధర ఇవ్వకపోవడం, కాలువల నిర్వహణ లేకపోవడం, ప్రభుత్వం కొనుగోలు చేసిన పంటకు ఇంతవరకు డబ్బులు చెల్లించకపోవడం, మొత్తానికి ప్రభుత్వ విఫలం అవ్వడం, నిర్లక్ష్యం వలన కోనసీమ రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారు. దేశానికి అన్నం పెట్టే మనం ఇవాళ క్రాప్ హాలిడే దాకా రావడానికి కారణం వైసీపీ ప్రభుత్వం. రైతుల పక్షపాతమని డబ్బులిచ్చి మరీ ప్రకటనలు, ప్రచారాలు చేసుకుంటున్న జగన్ రెడ్డి గారు ఏమి భరోసా ఇచ్చారు? అంతటా వైఫల్యమే స్పష్టంగా కనబడుతోంది. పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడు, సొంత డబ్బును సాయంగా చేస్తూ నాయకుడు ఎలా ఉండాలో ముందుండి చూపిస్తున్నారు. కౌలు రైతులు సమస్యల పరిష్కారం కోసం మన రాష్ట్రంలోనే నలుగురు విద్యావేత్తలు పరిశోధన చేసి 2012 లోనే కౌలు రైతులు సమస్యలకు పరిష్కారాలు IJERT( International Journal of Engineering Research and Industrial Applications)లో ప్రచురించారు. ఆ పరిశోధన తాలూకు వివరాలు ఈ లింక్ ద్వారా చదవండి : https://bit.ly/3y0EbYu.

#Written By

ట్విట్టర్ ఐడి : @BhagathChegu

# సీఎం గారూ పర్చూరు రండి... కౌలు రైతుల కన్నీటి వేదన తెలుస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

అందించేందుకు పవన్ కళ్యాణ్ ఆదివారం ప్రకాశం జిల్లా రానున్నారు. ఏటుకూరు, చిలకలూరిపేట, రాజుపాలెం, జాగర్లమూడి మీదుగా పర్చూరు వరకు జనసేన అధ్యక్షుల వారి పర్యటన ఉంటుంది. పర్చూరులో బహిరంగ సభ ఉంటుంది. అంతా ఏకమై ముఖ్యమంత్రి నిరంకుశ ధోరణిని, ఆయన పదేపదే రైతులను అవమానిస్తున్న తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలి. ఈ ముఖ్యమంత్రి మొండి వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అర్హత కలిగిన రైతులకు ప్రభుత్వ సాయం అందిందని ముఖ్యమంత్రి చెప్పడం దాలా దారుణం. అర్హత లేని వారికి పవన్ కళ్యాణ్ సాయం అందిస్తున్నారని చెబుతున్న జగన్ రెడ్డి ఎంత అవివేకంతో మాట్లాడుతున్నారో... తప్పుడు సమాదారం పొందుతున్నారో అర్థం అవుతుంది.

**కౌలు రైతు కార్డుల పంపిణీ సక్రమంగా లేదు**

నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సభాపతిగా ఉన్నపుడు కౌలు రైతుల కోసం ఒక అద్భుతమైన చట్టం తీసుకొచ్చాం. ఆ చట్టంలో భూ యజమానులతో సంబంధం లేకుండా కౌలు రైతుకు మేలు జరిగేలా కొన్ని కీలక అంశాలను ఉంచాం. కౌలు రైతులకు రుణాలతో పాటు ప్రభుత్వ రాయితీలు, విత్తన సబ్సిడీలు, యంత్ర పరికరాలకు సంబంధించిన సబ్సిడీలు నేరుగా కౌలు రైతులకు అందేవి. అయితే 2019లో ఈ చట్టానికి ఈ ముఖ్యమంత్రి పూర్తిస్థాయి మార్పులు తీసుకొచ్చారు. భూ యజమాని 11 నెలల రెంటల్ అగ్రిమెంటును కౌలు రైతుకు ఇస్తేనే వారిని గుర్తించే ప్రక్రియ ప్రారంభం అయింది. భూ యజమానుల ఆధార్ కార్డును ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో భూ యజమానులెవరూ దీనికి ముందుకు రావడం లేదు. ఫలితంగా కౌలు, రైతుల గుర్తింపు జరగడం లేదు. నేడు రాష్ట్రంలో దాదాపు 70 శాతం కౌలు రైతులే కనిపిస్తారు. డెల్టా ఏరియాల్లో ఏకంగా 80 శాతం కౌలు రైతులే, వారికి గుర్తింపు లేదు. 2011లోనే 25 లక్షల మంది కౌలు రైతులు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కల్లో తేలింది. మరిప్పుడు ఆ సంఖ్య కేవలం 16 లక్షలకు పడిపోవడంలో ఆంతర్యం ఏమిటి...” ప్రభుత్వం చెబుతున్న సీసేఆర్సీ కార్డుల పంపిణీలోనూ సరైన సహేతుకత లేదు. గుంటూరు జిల్లాలోనే 2.30 లక్షల మంది కౌలు రైతులు ఉంటే, ప్రస్తుతం 1.61 లక్షల మంది కౌలు రైతులే ఉన్నట్లు చెబుతున్నారు. 68 వేలు సీసీఆర్సీ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంటే కేవలం 53 వేల మందికి మాత్రమే కార్డులు ఇచ్చారు. ప్రకాశం జిల్లాలో 1.2 లక్షల మంది కౌలు రైతులు ఉంటే సీసీఆర్సీ కార్డులు 35 వేలు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నారు. కేవలం 18 వేలు కార్డులు ఇచ్చారు. సీసీఆర్సీ కార్డులు ఇచ్చిన ఈ రైతులేనా సీఎం చెబుతున్న అర్హత ఉన్న రైతులు...? వీరేనా మీరు లెక్కలు చెప్పే రైతులు..? పల్నాడు జిల్లాలో వారం రోజుల్లో ఏకంగా 5 ఆత్మహత్యలు జరిగాయి. ఈ పరిస్థితి ఈ ముఖ్యమంత్రికి అర్థం అవుతుందో లేదో కూడా తెలియదు. వ్యవసాయం అంటే బాబోయ్ అని పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వ తీరుతో ఇప్పటికీ రైతాంగం తీవ్రంగా నష్టపోయింది.

**ఆదరించకపోగా విమర్శలా...?**

కేంద్రం అందించే రైతు భరోసా సాయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం కులాలను చూస్తోంది. దీనిలోనూ ఓట్ల రాజకీయాలకు తెరలేపింది. ప్రతి ఏటా కేంద్రం రూ.17 వేల కోట్లను సాయంగా ఇస్తుంటే, దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రదారం చేసుకుంటోంది. కౌలు రైతులను నిండు మనస్సుతో ఆదరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం- పదేపదే వారు అసలు రైతులే కాదు... అన్నట్లు మాట్లాడుతోంది. ప్రతిసారి ఈ ముఖ్యమంత్రి కౌలు రైతులను అవమానపరుస్తున్నారు. వారి వేదనను అపహాస్యం చేస్తున్నారు. వారి చావులను చిన్నవి చేసి మాట్లాడుతున్నారు. కచ్చితంగా కౌలు రైతులను అవమానపర్చేలా మాట్లాడుతున్న ఈ ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలి. రైతులకు ఏ మేలు చేయని జగన్ రెడ్డికి పవన్ కళ్యాణ్ చేస్తున్న సాయం చూసి భయం వేస్తోంది. అందుకే ప్రభుత్వ సభల్లో రాజకీయ విమర్శలకు దిగుతున్నారు. ఇంతటి బృహత్ కార్యం చేస్తున్న పవన్ కళ్యాణ్‌ని నిండు మనస్సుతో అభినందించాల్సిన ముఖ్యమంత్రి దానిని పక్కన పెట్టి రాజకీయ విమర్శలకు దిగడం అత్యంత హేయం. ఆయన ఎంత సంస్కారవంతుడే దీనిని బట్టి అర్థమవుతుంది.

**పంట రుణాలు ఎక్కడ?**

రాష్ట్ర బడ్జెట్లో కౌలు రైతులకు సంబంధించి రూ. 1.11 లక్షల కోట్ల రుణాల ఇస్తామని ప్రకటించారు. ఇచ్చింది కేవలం రూ.4,100 కోట్లు మాత్రమే. కాలు రైతులు సాగు కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి దానిని కట్టుకలేక ఇబ్బందిపడుతున్నారు. రబీ ధాన్యం అమ్మినా డబ్బులు ఇవ్వడం లేదు. 50 రోజులు కావొస్తున్నా ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ.400 కోట్లు ఇంకా రైతుల ఖాతాల్లో పడాల్సి ఉంది. అలాగే ప్రకాశం జిల్లాలోనూ 25 కోట్ల రూపాయలు రైతులకు, అందాలి. ఇన్ని సమస్యలు ఒక పక్క ఉంటే దాని కోసం మాట్లాడుకుండా, ప్రభుత్వ లోపాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరుల మీద విమర్శలు చేసి సీఎం ఆనందపడుతున్నారు. మీ విమర్శల్ని పక్కన పెట్టి ముందు రైతు సమస్యలు తీర్చేలా దృష్టి సారించండి.

**ఇంకా ఎవరైనా ఉన్నా సాయం చేస్తాం...**

కేవలం మా దృష్టికి వచ్చిన కాలు రైతుల కుటుంబాలకే కాకుండా... బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకురావచ్చు. కేవలం ఇంత మందికే సాయం చేస్తామని మేం లక్ష్యం పెట్టుకోలేదు. ప్రతి బాధితుడికి సాంత్వన చేకూరాలి అన్నదే మా లక్ష్యం. ఇదో గొప్ప ఆశయంతో ముందుకు సాగుతుంది. కేవలం బాధిత కుటుంబాలకు రూ. లక్ష ఇచ్చేసి బాధ్యత అయిపోయింది అనుకోవడం లేదు. వారి కుటుంబాల్లోని పిల్లలకు మేం విద్య గురించి, భవిష్యత్ గురించి భరోసా ఇచ్చేలా గొప్ప ఆలోచన చేస్తున్నాం. బాధిత కౌలు రైతు కుటుంబాల్లో గొప్ప వ్యక్తులు బయటకు రావాలి. రైతు సమస్యల మీదనే కాదు... ప్రజా సమస్యల మీద కూడా ఎప్పటికప్పుడు స్పందిస్తున్నాం. రోడ్డ సమస్య మీద, భవన నిర్మాణ కార్మికుల సమస్య, ‘ధాన్యం కొనుగోళ్ల సమస్య, తుపాను సమయాల్లో పర్యటనలు చేశాం. వాటిపై ప్రజా పోరాటాలు నిర్వహించాం” అన్నారు. ఈ సమావేశంలో పార్టీ గుంటూరు, ప్రకాశం జిల్లాల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు, షేక్ రియాజ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, పార్టీ నేతలు కళ్యాణం శివ శ్రీనివాస్, చిల్లపల్లి శ్రీనివాస్, డా.పాకనాటి గౌతమ్, రాజ్, నయాబ్ కమల్, సయ్యద్ జిలానీ, బీతపూడి విజయ శేఖర్, డా. బందారు రవికాంత్, రాయపాటి అరుణ, సేరెళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనాని బాట.. కుటుంబ సభ్యుల చేయూత

(మొదటిపేజీ తరువాయి)

ఆత్మ హత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా వారి బిడ్డల భవిష్యత్తు కోసం ఉన్నత చదువులు చదివించాలనే గొప్ప లక్ష్యాన్ని పవన్ కళ్యాణ్ నిర్దేశించుకోవడం గొప్ప విషయం. ఆయన దీనికోసం ముందుగా రూ.5 కోట్లను ప్రత్యేక నిధికి విరాళంగా ఇస్తే, ఆయన బాటలోనే వారి కుటుంబసభ్యులు సైతం నడవడం ఎందరికో స్ఫూర్తి నింపుతుందన్నారు. పది మంది కడుపు నింపే రైతు కష్టాలను తమ కష్టంగా భావించి, వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ గారి కుటుంబ సభ్యులకు మనస్ఫూర్తిగా అభినందనలు” అన్నారు. ఈ కార్యక్రమంలో నాగబాబు, ఆయన సతీమణి పద్మజ, డా.మాధవి ఆమె భర్త డాక్టర్ రాజు, ప్రముఖ



టీనీ నిర్మాత శ్రీనాథ్ రూ.35 లక్షల చెక్కులను నాదెండ్ల మనోహర్‌కి అందచేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

ముమ్మందు ఇంకెన్ని ఇబ్బందులు ఎదురైనా అలసిపోని, గుండె ధైర్యంతో పని చేయాల్సిన బాధ్యత మనకున్నదన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భావజాలం మన ఆయుధమని, జనసేన గెలుపు కోసం రానున్న ఎన్నికల సంగ్రామంపై దృష్టి పెట్టాలని పెర్కొన్నారు. పొత్తులు, ఎన్నికల్లో పోటీ చేసి అభ్యర్థుల ఎంపిక, కమిటీల నియామకం గురించి మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చూసుకుంటారని, పీఏసీ సధ్యులు, పార్టీలో వివిధ హొదాల్లో ఉన్న నాయకులతో, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలతో చర్చించి మనందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

ప్రతీ నియోజక వర్గంలో, ప్రతీ పోలింగ్ కేంద్రాల్లో, ప్రతీ బ్యాలెట్ బాక్సులో జనసేనకు ఓటు వేయిందాల్సిన బాధ్యతను జనసైనికులుగా మనం తీసుకోవాలని, స్థానికంగా ఎక్కడికక్కడ ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పని చేసి తద్వారా వారి అభినందనలు ఓటు రూపంలో బ్యాలెట్ బాక్సులో వేయించుకోగలగాలని తెలిపారు. జనస్న పార్టీకి రాజ్యాధికారం కట్టబెట్టాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరిందాలని, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే పరిపాలనలో చోటు చేసుకునే విప్లవాత్మకమైన మార్పులను ప్రతీ పౌరుడికి విడమరచి తెలియజేయాలని స్పష్టం చేశారు.

## నారీస్వరం

### ఏపీలో మద్యపాన నిషేధం

# అటకెక్కినట్లే ???

దశల వారీగా మద్యపాన నిషేధం చేస్తామని ఎన్నికల వాగ్దానం. కానీ, దశల వారీగా నిషేధాన్ని తగ్గిస్తూ సామాన్యులకు మద్యం చేరువ చేస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి. ఆదాయ అభివృద్ధి కోసం ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఉండకూడదు ఇక్కడ ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి, మద్య పాన నిషేధం ఉండదు అని హామీ ఇచ్చి మరీ విజయవంతంగా అప్పు తెచ్చుకున్న ఘనత ఈ ప్రభుత్వానిది.

గత టిడిపి ప్రభుత్వం అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఇలాంటి విధానం ద్వారా బాండ్ల అమ్మకాలు చేపట్టారు. అప్పుడు 2000 కోట్ల రూపాయల అప్పులు రాబట్టింది. ప్రభుత్వం ఏదైనా ఒక సంస్థ ద్వారానే అప్పులు పొందగలరు. ఆ సంస్థ మధ్యవర్తిగా ఉండాలంటే ఫీజు చెల్లించాలి, జీఎస్టీ చెల్లించాలి అది కూడా కోట్ల రూపాయల్లో కమీషన్ చెల్లించాలి. ప్రభుత్వ ఆదాయాన్ని, ఉద్యోగుల సొమ్మును ఏపీ బేవరేజస్ కార్పోరేషన్ కు మళ్లించి అధిక వడ్డీకి 8300 కోట్ల రూపాయల అప్పు తెచ్చారు. 2000 వేల కోట్లు అప్పు దొరుకుతుంది అనుకుంటే 8300 కోట్లు అప్పు సంపాదించి పెట్టాయి. 15 సంవత్సరాల వరకు మద్యం బాండ్లను నిషేధిస్తే తీసుకున్న అప్పు మొత్తం చెల్లించాలి అనే షరతు ఒప్పుకొని మద్య విధానం మార్చమనే హామీతో అప్పు దొరికింది. ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్నా లేకున్నా ఈ మద్య విధానం మార్చడం కుదరదు. ఇదంతా ఒక పద్ధతి ప్రకారం చేస్తోంది. ముందు ఏపీ బేవరేజస్ సంస్థ మార్జిన్ పెంచుకొనేలా చట్ట సవరణ చేసింది, ఇప్పుడు ఆ మార్జిన్ గా వసూలు అయిన మొత్తాన్ని ఆదాయంగా చూపించారు.

నిజానికి కార్పోరేషన్ కి నిర్వహణ చార్జీలు మాత్రమే ఇస్తారు. నిర్వహణ ఛార్జీలుగా వచ్చిన ఆదాయం కూడా ఆడిట్ జరిగిన తర్వాత కార్పొరేషన్‌కు చెల్లించాలి. వ్యాట్ ని తగ్గించుకొని ఒక సంస్థకు ఆదాయాన్ని పెంచి ఆ ఆదాయాన్ని చూపించి అప్పు తెచ్చుకోవటం పైగా రెండు, మూడు సంస్థల నిధులను సమీకరించి ఉద్యోగుల భవిష్య నిధి నుండి 500 కోట్లు సమీకరించారు.

ఓ వైపు ఉద్యోగులకు 2200 కోట్లు ఈపీఎఫవో బకాయిలు, ఇతర పెండింగ్ నిధులు చెల్లించాలి.

వాటిని చెల్లించలేదు పైగా వాళ్లు తమ జీతాలతో కోత పెట్టుకొని నెలనెలా దాచుకునే పీఎఫ్ సొమ్మును తెచ్చి లిక్కర్ బాండ్లలో పెట్టి అప్పులు తెచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారు.

విడతల వారీగా నిషేధాన్ని ఎత్తి వేస్తున్నారు. మాట ఇచ్చినంత సులువుగా నిలుపుకోలేక పోతున్నది. ఈ ప్రభుత్వం అధికారం చేపట్టగానే కొత్త మద్యం పాలసీ అని మద్యం షాపులను ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నారు. నామ మాత్రంగా షాపుల సంఖ్య తగ్గించి, మద్యం కొనాలంటే భయపడాలి అని మాయ మాటలు చెప్పి మద్యం ధరలు పెంచింది గత రెండు సంవత్సరాలుగా ఒక్క మద్యం షాపును తగ్గించింది లేదు. ఎప్పుడూ వినని పేర్లతో కొత్త నాసి రకం బ్రాండ్లన్నీ అమ్మటం మొదలు పెట్టారు. నాసిరకం మద్యం దొరుకుతుండటం వల్ల చుట్టుప్రక్కల రాష్ట్రాల నుండి అక్రమంగా మద్యం రవాణా జరగటం, ఓ వైపు నాటు సారా తయారీ అధికం అవ్వటం ఎంత నియంత్రణ చేపట్టినా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.

2018-19 ఆర్థిక సంవత్సరంలో మద్యంపై వచ్చిన ఆదాయం 14,500 కోట్లు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి మద్యంపై ఆదాయం 19,500 కోట్లు రాష్ట్రానికి అధిక ఆదాయం తెచ్చి పెట్టే మద్యం అమ్మకాలు చేస్తూ ప్రజల జీవితాలను పణంగా పెట్టి సంక్షేమ పథకాలకు ప్రాణం పోస్తున్నారు. మద్యపాన నిషేధం కాస్తా మద్య పాన నియంత్రణ అయ్యింది ఇప్పుడు నియంత్రణ మాట ఏమో కానీ యథేచ్ఛగా అమ్మకాలు జరుగుతాయి. ఒకప్పుడు ప్రభుత్వ హామీతో బాండ్ల పై అప్పులు తేవడం తప్పు అని ప్రశ్నించి ఇప్పుడు అదే తప్పు నిస్సిగ్గుగా చేసి అధిక వడ్డీకి అప్పులు చేసి గొప్పగా చెప్పుకోవడం అడ్డదారులు వెతికి మరీ పరిమితికి మించి అప్పులు తెస్తున్న ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరం చేసిన అప్పుల లెక్కలు కేంద్ర ఆర్థిక వ్యయ నియంత్రణ విభాగం (సీఏజీ) కోరినా అందించలేదు. 2022-2023 ఆర్థిక సంవత్సరం 28 వేల కోట్ల రూపాయల రుణ పరిమితికి మాత్రమే అనుమతి ఉంది.

పరిమితులు దాటి భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టి మరో ఘనత సొంతం చేసుకొని ప్రజల భవిష్యత్తుని ప్రశ్నార్థకం చేస్తున్న ప్రభుత్వం మేలుకొని విధానాలు మార్చుకోవాలి.

- టీం నారీశ్వరం

## జీల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



శ్రీకాకుళం (జనస్వరం) : తమ కడుపు నిండితే చాలనుకునే ధోరణి కాకుండా పది మంది కడుపు నింపాలన్న దృక్పథంతో యువత ముందుకు వెళుతోంది. కుటుంబంలో వేడుకలను సైతం సేవా కార్యక్రమాలకు కేటాయిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నగరానికి చెందిన పలు సంస్థలు సేవా కార్యక్రమాలు స్ఫూర్తి నింపుతున్నాయి. అందులో ఒకటైన జీల్ ఫౌండేషన్ సభ్యుడు జాడ సాయి సేవామార్గంలో పయనిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. తన మాతృమూర్తి శ్రీదేవి జన్మదినాన్ని సైతం సేవాకార్యక్రమానికి మార్గం చేసుకున్నాడు. తమతో పాటు సమాజంలో కొంతమందికైనా కడుపునింపి సంతోషాన్ని పంచుకోవాలన్న లక్ష్యంతో జీల్ ఫౌండేషన్ సాయంతో సోమవారం పలు సేవాకార్యక్రమాలను చేపట్టాడు. ఇందులో భాగంగా స్థానిక బెహరా మనోవికాస కేంద్రంలో చిన్నారులకు అల్పాహారాన్ని తల్లి జాడ శ్రీదేవి, స్నేహితుల చేతుల మీదుగా అందజేసాడు. అదేవిధంగా మధ్యాహ్నం రిమ్స్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు భోజన వితరణ కార్యక్రమం చేపట్టి దాదాపు రెండువందల మందికి డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ సహకారంతో భోజన ప్యాకెట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాల్లో సాయి స్నేహితులు యశ్వంత్, మనోజ్, అజయ్, శేఖర్, జీల్ ఫౌండేషన్ సత్యసాయ, శ్రీకాకుళం న్యూబ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ, శివ, జై శ్రీరాం, ఆంధ్రాబ్యాంకు సీనియర్ మేనేజర్ వెంకటరమణ, డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రభాస్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై విమర్శలు మానుకోండి

### కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్



కదిరి (జనస్వరం) : రాప్తాడు నియోజకవర్గంలో సీఎం జగన్ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని దత్తపుత్రుడు అని, అలాగే చనిపోయిన ఒక్క కౌలు రైతును చూపించలేక పోయారని చెప్పడాన్ని పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తెలిపారు. సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గ పరిధిలో దాదాపు 13 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అలాగే కడప జిల్లాలో 130 మంది వరకు ఆత్మహత్యలు చేసుకున్నరని, అవి మీకు తెలియకపోతే మా పార్టీ ఆఫీసులో అడిగితే తెలియజేస్తామని, మీలాంటి స్థాయి వ్యక్తులు అబద్ధాలు మాట్లాడడం సమంజసం కాదన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకోకపోతే పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అనంతపురం పర్యటనకు వచ్చే ముందు హడావుడిగా కొద్దిమందికి డబ్బులు వాళ్ళ అకౌంట్లలో ఎందుకు జమచేశారని, దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చని మీరు ఓట్ల కోసం ఏమైనా మాట్లాడతారని తెలిపారు. అలాగే కోనసీమ అల్లర్లలో మీ పార్టీ వ్యక్తులే ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. ఓట్ల కోసం, సీట్ల కోసం వైసీపీ తప్పుడు విధానాలు అనుసరిస్తుందని, జనసేన ఎప్పుడూ ప్రజాసమస్యలపై నీతిగా, నిజాయితీగా పనిచేస్తుందని తెలిపారు.

# పవన్ కళ్యాణ్‌పై సీఎం అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- ప్రజలలో పవన్ కళ్యాణ్‌కి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక సీబీఐ దత్తపుత్రుడు జగన్ నిరాధార ఆరోపణలు ఆయన అవివేకాని నిదర్శనం
- ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఒక్క రైతు పూర్తి వివరాలు ఆధారాలతో సహా మాదగ్గర ఉన్నాయి
- నిజంగా రైతులకి ఈ సీబీఐ దత్తపుత్రుడు అంత మేలు చేసుంటే తన సొంత జిల్లా కడపలో 130 మందికి పైగా రైతులు ఎలా ఆత్మహత్య చేసుకున్నారు
- కోనసీమ అల్లర్ల పాపం ఈ వైసీపీ ప్రభుత్వానిదే
- పెండ్యాల శ్రీలత



అనంతపురం, (జనస్వరం) : అనంతపురం జిల్లా జనసేన పార్టీ మహిళా కార్యాలయంలో రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన సీబీఐ దత్తపుత్రుడు జగన్ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ప్రజలలో ఆదరణ పెరుగుతోందని గ్రహించి పదేపదే నిరాధార ఆరోపణలు చేస్తూ దత్త పుత్రుడనడం సిగ్గుచేటన్నారు. అధికారంలో ఉండి కూడా ప్రభుత్వం చేయలేని గొప్ప పని ఆత్మహత్య చేసుకున్న 3వేల రైతు కుటుంబాలకు దాదాపు రూ. 30 కోట్ల రూపాయలు ఇస్తుంటే అది చూసి ఓర్వలేక సిబిఐ దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఒక్క రైతుని కూడా చూపించలేకపోయారని విమర్శించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. పవన్‌కళ్యాణ్ అనంతపురంలో కౌలు రైతు భరోసా యాత్ర ఏప్రిల్ 12వ తేదీన అంటే మీరు ఈ రోజు సభ పెట్టిన రాప్తాడు నియోజకవర్గంలోని మన్నిల గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి 33 మంది ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున పరిహారం అందించారని పవన్ కళ్యాణ్ ఏప్రిల్ 12వ తేదీన రైతు భరోసా పరామర్శకు వస్తారనగ మీ ప్రభుత్వ యంత్రాంగం ఆగమేఘాల మీద ఆత్మహత్య చేసుకున్న పూలకుంట రైతు చిన్న గంగయ్య భార్య అరుణ అకౌంట్ లో (31392210019176) లక్ష రూపాయలు ఏప్రిల్ 11వ తేదీన పవన్ కళ్యాణ్ పర్యటనకు వచ్చిన రోజు 12వ తేదీన ప్రభుత్వం ఆరు లక్షల రూపాయలు అకౌంటులో వేయడం నిజమా అబద్ధమా? అని ప్రశ్నించారు. వీరి కుటుంబాన్ని పవన్ కళ్యాణ్ పరామర్శించడం వాస్తవం కాదా! అలాగే మన్నిల గ్రామంలో వడ్డే ఆంజనేయులు భార్య రామాంజినమ్మ అకౌంట్లో (31202010027131) ఏప్రిల్ 11వ తేదీన లక్ష రూపాయలు ఏప్రిల్ 12వ తేదీన 6 లక్షలు వేశారు. అదే విధంగా పి.తిమ్మాచారి భార్య లక్ష్మి కెనరా బ్యాంక్ అకౌంట్ లో (31202 010019545) లక్ష రూపాయలు, మన్నీల గ్రామానికి చెందిన ఆత్మహత్య చేసుకున్న ఆదినారాయణ భార్య అకౌంట్లో ఏప్రిల్ 11వ తేదీన లక్ష రూపాయలు వేసిన విషయం నిజం కాదా? ఇలా చెప్పుకుంటూ పోతే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతి ఒక్క ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి పవన్ కళ్యాణ్ పరామర్శకు వస్తున్నారని వారి అకౌంట్‌లో డబ్బులు వేసి వారిని సభకు రాకుండా అడ్డుకున్న విషయం వాస్తవం కాదా? వీరి కుటుంబాలకు పవన్ కళ్యాణ్ పరామర్శించడం వాస్తవం కాదా అని ఈరోజు మీడియా ముఖంగా ఈ సిబిఐ దత్తపుత్రున్ని అడుగుతున్నాం. మా అధ్యక్షులవారు ప్రజలకు మాత్రమే దత్తపుత్రుడని తెలియజేస్తూ రాష్ట్రాన్ని అబద్ధపు హామీలతో భ్రష్టు పట్టిస్తు దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలుపుతా అనడం సిగ్గుచేటు కొత్త జిల్లాల పేర్లతో రాజకీయం చేసి కోనసీమను తగలబెట్టిన పాపం మీ వైసిపి ప్రభుత్వానిదే. సామాజిక న్యాయం పేరుతో రాష్ట్రంలో మీ భజన మంత్రులతో బస్సు యాత్రను చేపట్టారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం ఎక్కడ ఉంది. 980 నామినేటెడ్ పోస్టులలో 782 మందిని 12 విశ్వవిద్యాలయాలలో 10మంది ఉపకులపతులను మీ సామాజిక వర్గం వారినే నియమించుకొని ఒక నియంతలాగా పరిపాలన కొనసాగిస్తూ మీరు మా నాయకున్ని విమర్శించడం మీ తెలివి తక్కువతనానికి నిదర్శనంగా భావిస్తున్నామన్నారు. నిజంగా మీకు రైతుల మీద వారి అభివృద్ధి మీద చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో దాన్యం కొనుగోలు చేసి నిర్ణీత సమయంలో రైతులకు డబ్బులు చెల్లించండి. ఎన్నికల హామీలో 12,500 రూపాయలు ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం కింద అందిస్తానని ఇప్పుడు 7500 ఇస్తున్నారని సీబీఐ దత్తపుత్రుని ప్రభుత్వం ప్రజలకు మేలు చేస్తుంటే తన సొంత జిల్లాలో 130 మందికి పైగా రైతులు ఎలా ఆత్మహత్య చేసుకున్నారని ఈ పాపం సిబిఐ దత్తపుత్రుడిదే అని తెలియజేస్తూ మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు సేంద్రియ వ్యవసాయానికి సబ్సిడీ కింద డ్రిప్ సిస్టంని అందించలేదు. మీరు చెప్పిన ఆర్‌బీకే కేంద్రాలలో రైతులు పడిగాపులు కాస్తున్న కౌలు కార్డులు అందించడం లేదు. అలాగే పొంతన లేని విధంగా పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని గుజరాత్ రాష్ట్రంతో పోల్చి చూడడం సీబీఐ దత్తపుత్రుడి అవివేకానికి నిదర్శనం. ఈ సీబీఐ దత్తపుత్రుడు 2019 ఎన్నికల్లో చెప్పిన అబద్ధాలని పదే పదే చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నిలువుదోపిడీ చేసి అబద్ధపు మాటలతో ఇప్పుడు కూడా ప్రజలను నమ్మించాలని చూస్తున్నారని కానీ మా నాయకునికి ప్రజలలో ప్రేమ విశ్వాసం ఉందని రాష్ట్ర ప్రయోజనాల కోసం అభివృద్ధికోసం ఆలోచించే గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అని కాబట్టి రాబోయే ఎన్నికలలో జనసేన ప్రభుత్వాన్ని ఖచ్చితంగా స్థాపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పసుపులేటి పద్మావతి, అనంతపురం జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయుడు, అనంతపురం నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, వీర మహిళ కాశెట్టి సావిత్రి, నాయకులు తోట ప్రకాష్ పాల్గొన్నారు.


## జనసైనికుడి కుటుంబాన్ని పరామర్శ

పాయకరావుపేట (జనస్వరం) : ఎస్. రాయవరం మండలం, భీమవరం గ్రామ జనసైనికుడు మడగల అప్పలరాజు కుమారుడు మడగల ప్రసాద్ శనివారం యాక్సిడెంట్ అవడంతో కాలు విరిగింది. తన తల్లికి నడుం సంబంధించి దెబ్బలు తగిలాయి. ఈ విషయం తెలుసుకొన్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు జిసిఆర్ ఫౌండేషన్ అధినేత గెడ్డం బుజ్జి వెంటనే వెళ్లి వాళ్ల పరిస్థితి ఏంటో తెలుసుకుని రమ్మని జనసేన నాయకులని పంపించారు. ఎస్. రాయవరం మండలం జనసైనికులకు ఎల్.వి.ప్రసాద్, కొప్పిశెట్టి శంకర్రావు, దొరబాబు, కొప్పిశెట్టి పండు, వైజాగ్ కిమ్స్ హాస్పటల్ కి వెళ్లి వాళ్లకు ధైర్యం చెప్పి జనసేన తరపున సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పారు.



## ధాన్యం బకాయిలు చెల్లించాలి

మండపేట (జనస్వరం) : మండపేట నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని ఇక తొలకరి పంట విరామంకు సిద్ధపడుతున్నట్లు మండపేట అఖిలపక్షం నేతలు జనసేన ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, కాంగ్రెస్ ఇంచార్జ్ కామన ప్రభాకరరావు, బీజేపీ ఇన్ ఛార్జ్ కోన సత్యనారాయణలు పేర్కొన్నారు. ధాన్యం సొమ్ము సకాలంలో చేతికందక రైతులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం సొమ్ము చెల్లించాలని కోరుతూ సోమవారం నియోజకవర్గ కేంద్రం మండపేట మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ ధాన్యం తోలి మూడు నెలలు గడుస్తున్నా, ఇప్పటివరకు సొమ్ము చేతికందక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తొలకరి సీజన్ ప్రారంభమై నాట్లు వేయాల్సిన సమయంలో కూడా డబ్బులేక రైతులు క్రాప్ హాలిడే ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అప్పులు చేసి ధాన్యం పండి స్తే డబ్బులు చేతికి రాక వడ్డీ తడిసి మోపెడవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని విమర్శించారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని



చెప్పుకునే వైసీపీ నేతలు ఖచ్చితంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం లోగా సొమ్ములు చెల్లించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కోనసీమ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేశారని మండపేట నియోజకవర్గంలో మాత్రం రైతులకు డబ్బు జమ చేయలేదని తెలిపారు. ఎరువులకి డబ్బులు లేక రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి రేపటిలోగా రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం చేయాలని సోమవారం సాయంత్రం లోగా సొమ్ములు రైతులకు ఇవ్వాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, జనసేన, టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరమహిళ వ్యాపారానికి అండగా కొఠారు ఆదిశేషు



దెందులూరు (జనస్వరం) : విజయరాయి గ్రామానికి చెందిన జనసేన చిన్నమ్మగా పిలవబడే చేపల వ్యాపారి చిన్నమ్మగారి చేపల కొట్టులో తరుచుగా రాత్రి వేళలు చేపలను గుర్తు తెలియని వ్యక్తులు చంపేస్తున్నారు. నియోజకవర్గ నాయ కులు కొఠారు ఆదిశేషు స్థానిక జనసైనికుల ద్వారా సమస్యను తెలుసుకొని చిన్నమ్మ కొట్టు పరిసరాలు పరిశీలించి, వారిని దిగులు చెంద వద్దని ధైర్యం చెప్పారు. దుండగులను ఎట్టి పరిస్థితి లోనూ వదలబోవమని మాట ఇచ్చారు. వారి కొట్టు ఆవరణలో నిఘా కెమెరాలు ఇనుప గ్రిల్లులు ఏర్పాటు చేస్తామని మాటిచ్చి, తక్షణ సహాయంగా వారికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసారు. వ్యాపారానికి పూర్తిభద్రత కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని, ఏర్పాట్లకు అయ్యే ఖర్చు కూడా తాను భరిస్తానని హామీ ఇచ్చారు.

# ముస్లిం మైనారిటీలకు న్యాయం పవన్ కళ్యాణ్ సీఎం అయితేనే సాధ్యం

- వైసీపీ ప్రభుత్వం మైనారిటీలను విస్మరించింది
- మైనారిటీలకు అందాల్సిన రుణాలను ఇవ్వకుండా ముస్లిం కార్పొరేషన్ నిధులను వివిధ పథకాల్లో కలిపేశారు
- దుల్హన్ పథకం క్రింద 50వేలు కాదు లక్ష రూపాయలు ఇస్తామన్నారు, కానీ అసలేమీ ఇవ్వట్లేదు
- ఉర్దూని రెండో అధికారిక భాష చేస్తే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ట్రాన్సలేటర్ ఉద్యోగాలు ఇవ్వాలని జగన్ ప్రభుత్వం చేయట్లేదు
- వైఎస్ఆర్ ప్రవేశ పెట్టిన రంజాన్ కానుకను చంద్రబాబు కొనసాగించారు కానీ జగన్ ఎత్తేశారు
- వక్ఫ్ బోర్డు ఆస్తులకూ వైసీపీ ప్రభుత్వంలో ఆపద వచ్చింది
- పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 30వ రోజున జాకీర్ హుస్సేన్ నగర్‌లోని పలు వీధులలో నిర్వహించారు. ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎంతో నమ్మకం ఉంచి అండగా నిలిచిన ముస్లిం మైనార్టీలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. గతంలో పాదయాత్రలో అడుగడుగునా ముస్లిం మైనారిటీలకు అనేక హామీలు గుప్పించిన నాటి ప్రతిపక్ష నేత, నేటి సీఎం జగన్ హామీలకు తూట్లు పొడిచారని విమర్శించారు. ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మైనారిటీలకు న్యాయబద్ధంగా అందాల్సినటువంటి రుణాలను వైసీపీ ప్రభుత్వం ఇవ్వట్లేదని నిధులు మొత్తం వివిధ పథకాల్లో కలిపేసి ముస్లింలకు తీరని అన్యాయం చేస్తున్నారని తెలిపారు. తాను అధికారంలోకి వస్తే పేద ముస్లిం యువతుల వివాహానికి ప్రభుత్వం సాయంగా దుల్హన్ పథకం కింద ఇచ్చే రూ.50 వేలను లక్ష రూపాయలు చేసి ఇస్తానని జగన్ తెలిపారని, కానీ నేడు ఏ ఒక్కరికి కూడా ఈ పథకం కింద సాయం లేదని, దుల్హన్ పథకాన్ని పూర్తిగా వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణ తరహాలో ఏపీలో సైతం ఉర్దూని రెండో అధికారిక భాషగా ప్రకటిస్తానని జగన్ మాట ఇచ్చారని, కానీ నేడు అలా ప్రకటిస్తే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, ప్రతి గ్రామ సచివాలయంలో ట్రాన్సలేటర్ ఉద్యోగం ఇవ్వాల్సి వస్తుందని, వేలాది ట్రాన్సలేటర్ ఉద్యోగాలు ముస్లిం యువతకు వస్తాయని, కానీ ఇచ్చిన మాట ప్రకారం ఉర్దూని ప్రకటించకుండా ముస్లిం యువతకు జగన్ తీరని మోసం చేశారని కేతంరెడ్డి వివరించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రంజాన్ పండుగ నాడు ముస్లిం మైనార్టీ కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా రంజాన్ కానుక ఇచ్చే సంస్కృతికి శ్రీకారం చుట్టారని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఆ సంస్కృతిని కొనసాగించారని, కానీ వైఎస్ఆర్ తనయుడు జగన్ మోహన్ రెడ్డి మాత్రం ముఖ్యమంత్రి అయ్యాక మైనారిటీ సోదరులకు ఉన్నటువంటి కానుకని రద్దు చేశారని కేతంరెడ్డి గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తులకు కూడా ఈ ప్రభుత్వంలో ప్రమాదం పొంచి ఉందని, అనేక ప్రదేశాల్లో ఆ ఆస్తులకు సంబంధించి జరుగుతున్నటువంటి ఆందోళనలే రుజువు అని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ముస్లిం మైనారిటీలకు సంపూర్ణ న్యాయం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే జరుగుతుందని, జనసేన పార్టీ సిద్ధాంతాలలోనే ఆ అంశం ఉందని, కనుక ఎన్నికలు ఎప్పుడు జరిగినా ముస్లిం సోదరులు అందరూ పవనన్నకు అండగా నిలబడి సీఎం కావాలని దువా చేయాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత ఇసుక ఇవ్వాలి

### జనసేన పార్టీ మైలవరం ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు



**మైలవరం (జనస్వరం) :** స్థానిక మారుతి కల్యాణ మండపం పక్కన ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక యార్డ్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత ఇసుక ఇవ్వాలని నిరసన తెలియజేశారు. జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి పేద వాడికి ఉచితం ఇసుక ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శీలం బ్రహ్మయ్య, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి, జిల్లాప్రోగ్రాం కోఆర్డినేటర్ కమిటీ మెంబర్ పురమ సతీష్, ఎంపీటీసీ తేజ, మండల ఉపాధ్యక్షులు పడిగల ఉదయ్, గుమ్మడి శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు మురళీకృష్ణ, చిరంజీవి, ఆకుతోట ఈశ్వర్, కూసుమంచి కిరణ్ కుమార్, మాదినేని చిన రామారావు, మల్లారపు దుర్గాప్రసాద్, సి.హెచ్.వెంకట కృష్ణ, ఆనం విజయ్, పసుపులేటి నాగరాజు, ఉయ్యూరు నాగరాజు, ఈతకొట్టు నాని, క్రియాశీలక సభ్యులు అన్నవరపు రమేష్, పార్టీ ఆఫీస్ మేనేజర్ రమేష్ బాబాయ్, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డికి పవన్ కళ్యాణ్ పేరు అంటే భయం



**అనంతపురం (జనస్వరం) :** గుంతకల్ నియోజకవర్గ, పామిడి మండల అధ్య క్షుడు యం.ధనుంజయ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌ని దమ్ముంటే డైరెక్ట్‌గా పోటీ చేయమని అంటున్నావు మరి నీకు ధైర్యం ఉంటే డైరెక్ట్‌గా పవన్ కళ్యాణ్ పేరు ప్రస్తావించి విమర్శించే జగన్ మోహన్ రెడ్డి అని ఆగ్రహించారు. నేనే రాజును నేను చెప్పినట్టే అందరూ వినాలని అనుకున్నవు, కానీ పవన్ కళ్యాణ్ చెప్పినట్టు పని చేయాల్సి వస్తోంది. ఎంతసేపు చంద్రబాబు నాయుడుని అడ్డం పెట్టుకుని పవన్ కళ్యాణ్‌ని విమర్శించడం సీఎం చేతకానితనం అని విమర్శిం చారు. పవన్ కళ్యాణ్‌పై మీరు చేసే నిరాధారమైన విమర్శలు నిజమని మీరు నమ్మితే నిరూపించి చూపించండి, ప్రభుత్వం మీదే వ్యవస్థ మీదే యంత్రాంగం మీదే కదా అని సవాల్ విసిరారు. మీ తాడేపల్లి ఇంటి దగ్గరే సభ ఏర్పాటు చేసి నీ సవాలుకు జవాబిస్తాడు లేదా నీ పులివెందుల నియోజకవర్గంలో నీ ఇంటి ముందే సభ ఏర్పాటు చేసి నువ్వు విసిరిన సవాల్‌కు జవాబు ఇస్తాడని సమాధానం చెప్పే ధైర్యం నీకుందా అన్నారు.

## పాతకోట, రేగం రహదారులను త్వరగా నిర్మించాలి

### అనంతగిరి జనసేన నాయకులు

**ఆత్మకూరు (జనస్వరం) :** సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనంతగిరి మండల కేంద్రం నుండి మాలింగ వలస, పాతకోట, రేగం, నందిగుమ్మి, మద్దిగరువు, వయా పెదబయలు గ్రామాలను అనుకొని నిర్మిస్తున్న రోడ్డును త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతతో రోడ్డు నిర్మించాలని అనంతగిరి మండల జనసేన పార్టీ నాయకులు, మురళి, నవీన్, ప్రవీణ్, రమేష్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో ఈ రింగ్ రోడ్డు కొరకు నాలుగు కోట్ల ఎనభై ఆరు లక్షల రూపాయలు మంజూరయ్యాయని అప్పటి అధికారులు కాంట్రాక్టర్లు కలిసి రోడ్డు మధ్యలో వదిలేసి నిధులన్నీ కాజేశారన్నారు. అలాగే మధ్యలో కల్వర్టు కూడా నిర్మించకుండా వదిలేయడంతో ఆయా గ్రామాల గిరిజనులు నిత్యావసర సరుకుల కోసం మండల కేంద్రానికి రావటానికి నానా అవస్థలు పడుతున్నారన్నారు. అత్యవసర వైద్య సేవలు నిమిత్తం ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ప్రయత్నిస్తున్నారని నాయకులు విమర్శించారు. ఇప్పటికైనా ఈ రింగ్ రోడ్డు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే మండల కేంద్రానికి రావటానికి సుమారుగా ఒక వంద గ్రామాల గిరిజనులకు సమయం ఆదా అవుతుందని సుమారుగా ఒక 30 కిలోమీటర్లు మండల కేంద్రానికి రావటానికి దగ్గరవుతుందని నాయకులు తెలిపారు. జగన్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ రోడ్డు పనులు జరగకపోవడంతో గిరిజనుల పై జగన్ సవతి ప్రేమ చూపిస్తున్నారు అని నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు పాల్గొన్నారు.



## జనసేన విజయం



**రాయవరం (జనస్వరం) :** చెల్లూరు గ్రామంలో ఎంపీటీసీ -1 గొల్లపల్లి అనురాధ గ్రామంలో ప్రజల పడుతున్న ఇబ్బందులను గుర్తించి ముఖ్యంగా మూడు సమస్యలను 19/03/2022న జరిగిన మండల పరిషత్ సమావేశంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం అధికారులు స్పందించి పిర్యాదు చేసిన సమస్యలను పరిష్కారించారు.

1. పసలపూడి నుండి చెల్లూరు (సూర్యారావు పేట వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు) మెయిన్ రోడ్ బాగు చేయడం..
2. గ్రామంలో పాడైన విద్యుత్ స్తంభాలు మరియు ట్రాన్స్ ఫార్మర్ వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని..
3. అంగన్ వాడి సెంటర్లలో కోడి గుడ్ల నాణ్యత గురించి..

ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి అత్యదిక మేజరితో గెలిపించినందుకు నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ వాటిని పరిష్కారం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో సమస్యలను పరిష్కరించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ ఇది జనసేన విజయం అంటే ప్రజా విజయంగా భావిస్తున్నానని తెలిపారు. 2024లో రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలకు తగదు



**కళ్యాణదుర్గం (జనస్వరం) :** ప్రజలలో పవన్ కళ్యాణ్‌కి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక సీబీఐ దత్తపుత్రుడు జగన్ మోహన్ రెడ్డి నిరాధార ఆరోపణలు చేయడం అవివేకానికి నిదర్శనమన్నారు. నిజంగా రైతులకి ఈ సీబీఐ దత్తపుత్రుడు అంత మేలు చేసుంటే తన సొంత జిల్లా కడపలో 130 మందికి పైగా రైతులు ఎలా ఆత్మహత్య చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, జనసేన నాయకులు జాకీర్, వంశీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన సీబీఐ దత్తపుత్రుడు జగన్మోహన్ రెడ్డి మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ప్రజలలో ఆదరణ పెరుగుతోందని గ్రహించి పదేపదే నిరాధార ఆరోపణలు చేస్తూ దత్తపుత్రుడనడం సిగ్గుచేటన్నారు. అధికారంలో ఉండి కూడా ప్రభుత్వం చేయలేని గొప్ప పని ఆత్మహత్య చేసుకున్న 3 వేల రైతు కుటుంబాలకు దాదాపు 30 కోట్ల రూపాయలు మా అధ్యక్షుల వారు ఇస్తుంటే అది చూసి ఓర్వలేక ఉన్నారన్నారు. ఈ సీబీఐ దత్తపుత్రుడు 2019 ఎన్నికల్లో చెప్పిన అబద్ధాలని పదే పదే చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేశారన్నారు. అబద్ధపు మాటలతో ఇప్పుడు కూడా ప్రజలను నమ్మించాలని చూస్తున్నారని కానీ మా నాయకునికి ప్రజలలో ప్రేమ విశ్వాసం ఉందని రాష్ట్ర ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం ఆలోచించే గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్‌ని అన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేన ప్రభుత్వాన్ని ఖచ్చితంగా స్థాపిస్తామని తెలియజేశారు.

## బాసర ఐఐఐటి విద్యార్థులకు అండగా నిలిచిన ఆదిలాబాద్ జనసేన నాయకులు



**ఆదిలాబాద్, (జనస్వరం) :** బాసర ఐఐఐటిలో రెండు రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 6000 వేల మంది విద్యార్థులు ధర్నా చేస్తున్నారు. వారికి మద్దతుగా భైంసా నుండి బాసర వెళ్తున్న జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ బాబు, జన సైనికులను పోలీస్ వాళ్ళు అరెస్ట్ చేశారు. పోలీస్ అరెస్ట్‌లకు భయ పడం విద్యా ర్థులకి నాణ్యమైన విద్యను అందిం చడంతో పాటు మంచి నీటి సౌక ర్యం, నేర్చుకోవడానికి లాప్ టాప్ లు, రూమ్స్ అస్సలు బాగలేవు. అస లే వర్ష కాలం రూమ్ నిండా వాటర్ ఇలా చాలా ఇబ్బంది పడుతున్నారు. యూనివర్సిటీలో మొత్తం కాంట్రాక్ట్ వ్యవస్థ కావడం వల్ల కేవలం డబ్బుల కోసం మాత్రమే పని చేస్తున్నారు. వెంటనే విద్యా సంస్థ బాసర ఐఐఐటి లోని ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, హెచ్ఆర్టీ, మెంటర్స్, వివిధ బోధనేతర సిబ్బంది నీ రెగ్యులర్ చేసి వాళ్ళకి న్యాయం చేయా లని విద్యార్థుల సమస్యలను ప్రభు త్వం అస్సలు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం అధికారుల భాధ్యత రాహిత్యం వల్లనే అక్కడ సరైన వసతి విద్య సౌకర్యం కల్పించ లేకపోయారు. యూనివర్శిటిని కాంట్రాక్ట్ పద్ధతి నుండి విముక్తి చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అరెస్ట్ అయిన జన సైనికులు అర్జున్, మయూర్ తెలిపారు.

## షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలి



ఆమదాలవలస, (జనస్వరం) : షుగర్ ఫ్యాక్టరీ దగ్గర షేర్ హెూల్డర్స్, రైతులుతో కలిసి ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ. రామ్మోహన్ రావు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని ఆమదాలవలస నడిబొడ్డున వాగ్దానం చేసిన జగన్ మోహన్ రెడ్డి గెలిసిన తరువాత ఆ సమస్యనే పట్టించుకోవడం మానేశారు. అలానే నియోజకవర్గంలో నన్ను గెలిపిస్తే రెండేళ్లలో ఫ్యాక్టరీ తెలిపిస్తాను లేదంటే రాజకీయ సన్యాసం తీసుకుంటా అని చెప్పిన తమ్మినేని సీతారాం ఇప్పుడు ఏమీ పట్టనట్టుగా ప్రవర్తిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలను నమ్మించి మోసం చేశారు. రాజకీయ సన్యాసం ఎప్పుడు తీసుకుంటారు అని మండిపడ్డారు. సీపీఎం నాయకులు బొడ్డేపల్లి మోహన్ రావు మాట్లాడుతూ హైకోర్టు రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన సరే ప్రభుత్వం ఏపీఐఐసీకి అప్పచెప్పడం ఏమిటి అని ప్రశ్నించారు. రైతులు మాట్లాడుతూ ఈ షుగర్ ఫ్యాక్టరీ ఆధారపడి కొన్ని వందల కుటుంబాలు ఉన్నాయి. గతంతో పోలిస్తే ఇప్పుడు చెరుకు పంటకు సాగు నీరు అనుకూలంగా ఉంది అని ప్రభుత్వం తొందరగా మేలుకొని ఫ్యాక్టరీ తెరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ధన్నాన లచ్చయ్య, సాదు రామారావు, పైడి వాసుదేవ రావు, మురళీ మోహన్, ధనుంజయ రావు, గణేష్, సింహాచలం, కోటేశ్వరరావు, సురేష్, రాంబాబు పాల్గొన్నారు.

## సాకులు చూపి రేషన్ కార్డులు తొలగిస్తున్నారు

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 32వ రోజున జాకీర్ హుస్సేన్ నగర్, న్యూ కాలనీలోని పలు వీధులలో నిర్వహిం చారు. ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల తెల్ల రేషన్ కార్డులను తొలగించి వీలైనంత మంది లబ్ధిదారులను తొలగించుకోవడం టార్గెట్‌గా పెట్టుకున్నట్లుగా కనిపిస్తోందని విమర్శించారు. 32 రోజులుగా ఇప్పటికి సుమారు 7500 ఇళ్ళకు పైగా తాను తిరిగితే ప్రతి పది ఇళ్ళలో ఒకింటికి రేషన్ కార్డు తొలగించి ఉన్నారని దుయ్యబట్టారు. కరెంట్ బిల్లుల్లో యూనిట్ల పెరుగుదల, ఇంట్లో ఎవరైనా రుణం కోసం ఆదాయపన్ను చూపడం, ఇళ్ళల్లో ఏసీ కలిగి ఉండడం, సెకండ్ హ్యాండ్‌లో కారు కొని ఉండడం, ఇలా దేశంలో ఏ రాష్ట్రంలో లేని కారణాలను చూపి రేషన్ కార్డులు తొలగించారని, ఇది సిగ్గుమాలిన చర్యని కేతంరెడ్డి విమర్శించారు. ప్రజల్ని ఈ ప్రభుత్వం బాధితులుగా మార్చేసిందని, ఇప్పుడు వారందరూ పవన్ కళ్యాణ్‌ని ఆశీర్వదిస్తున్నారన్నారు. తాము వెళ్ళిన ప్రతి ఇంట్లో ప్రజలు ఆత్మీయంగా పవనన్నను సీఎంని చేసుకుంటామని ఈసారి ఎన్నికలు ఎప్పుడు జరిగినా జనసేన పార్టీ గాజుగ్లాసు గుర్తుకే ఓటేస్తామని చెప్తున్నారని, ప్రజల ఆశీస్సులతో పవనన్న ప్రజాబాట నెల్లూరు సిటీలో అనుకున్న దానికంటే విజయవంతంగా సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొవ్వాడలో జనసేన వీర మహిళ కాంతి శ్రీ పర్యటన



**ఎచ్చర్ల (జనస్వరం) :** కొవ్వాడ గ్రామ జనసైనికులు ఎచ్చెర్ల నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీని కలిసి ఆ గ్రామంలో సమస్యలు చెప్పడం జరిగింది. కాంతిశ్రీ ఆ గ్రామ పర్యటనకు వెళ్లారు. ముఖ్యంగా ఆ గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉండడం వల్ల ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారని, ఆ గ్రామ పెద్దలకు జన సైనికులకు ప్రజలకు అందరీ సమక్షంలో ఒక త్రాగునీటి బోరును మీ పంచాయతీకి జనసేన పార్టీ తరపున నేను వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, లక్ష్మణ్, వెంక్కీ, లావేరు మండల నాయకులు రాజేష్, బాబాజీ, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఎక్కడ..?

- వైసీపీ ప్రభుత్వంలో పేద ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్నా కార్యక్రమం జరగట్లేదు
- మాకు కేటాయించిన టిడ్కో ఇళ్ళనూ ఇప్పటికీ మాకు ఇవ్వలేదు
- గెలిచిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మూడేళ్లుగా మాయమైపోయారు
- పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద ఆవేదన చెందిన ముస్లిం సోదరులు
- కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 31వ రోజున జాకీర్ హుస్సేన్ నగర్ లోని పలు వీధులలో జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా నేడు జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ అలహరి సుధాకర్ పాల్గొన్నారు. ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద పలువురు ముస్లిం మైనారిటీ సోదరులు వైసీపీ ప్రభుత్వంలో తాము అనుభవిస్తున్న బాధలను చెప్పుకున్నారు. జాకీర్ హుస్సేన్ నగర్ లో అద్దెకు ఉంటున్న అనేకమందికి గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు. గత ఎన్నికలప్పుడు టిడ్కో ఇళ్ళకు సంబంధించిన బ్యాంకు లోన్లను ఎవ్వరూ కట్టకండని, తాము అధికారంలోకి వస్తే ఉచితంగా ఇస్తామని చెప్పిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మూడేళ్లుగా పత్తా లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల్లో పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా ఖత్నా (ఒడుగులు తీసే కార్యక్రమం) కార్యక్రమాన్ని నిర్వహించేవారని, ఈ వైసీపీ ప్రభుత్వంలో ఆ ఊసే లేదని, డాక్టర్ దగ్గరకి తీసుకెళ్లి పిల్లలకు ఖత్నా చేయించేందుకు 15 వేల రూపాయలకు పైగా ఖర్చవుతుందని వాపోయారు. అన్ని రకాలుగా మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఈ సారి ఓటేసే ప్రసక్తే లేదని కేతంరెడ్డి వద్ద ముస్లిం సోదరులు తేల్చి చెప్పారు. కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని, ఆ దిశగా రాష్ట్రంలో రాజకీయ మార్పులు జరుగుతున్నాయని, మైనారిటీ సోదరులందరూ అల్లాకి దువా చేయాలని, పవనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్క మైనారిటీ సోదరుడికి అండగా నిలుస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు ఇచ్చిందెంత జగన్ రెడ్డి ?? దారం అనిత



**మదనపల్లి (జనస్వరం) :** చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత పత్రికా ముఖంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్రంలో 16 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. అయితే పంటల బీమా చెల్లింపులు వారి వాటా ఎంత అనే విషయమై స్పష్టత లేదన్నారు. కొందరికి పంట నష్టం లక్షల్లో జరిగింది. అయి నా ప్రభుత్వం వారిని పట్టించుకోలేదని కౌలు రైతు సంఘాల నేతలు విమర్శి స్తున్నారు. రాయలసీమ జిల్లాలో గత ఏడాది వేరుశనగ రైతులు భారీ వర్షాల వల్ల పెద్ద ఎత్తున నష్టపోయారు. ఎకరాకు క్వింటాలు కూడా దిగుబడి రాలేదు. ఈ పంట సాగుకు ఎకరాకు 30 వేల పైన పెట్టుబడి అవుతుంది. ప్రభుత్వం పంటల బీమా పథకం కింద సగటున 2,674 రూపాయలు మాత్రమే ఇచ్చిం ది. పేరుకే ఉచిత పంటల బీమా ప్రధాన పంట సాగు దారులకు అరకొర పరిహారము దక్కింది. ఇక కౌలు రైతుల కు అందిన సాయం ఎంత అనేది ప్రశ్నార్థకమే. బీమా చెల్లింపు వ్యవహారమంతా ప్రభుత్వం చేతిలోనే వున్న నష్ట పోయిన వారికి న్యాయం జరగలేదని అభిప్రాయం రైతుల్లో వ్యక్తమవుతోంది. రెండేళ్లుగా ప్రభుత్వం ఉచిత పంటల బీమా అమలు చేస్తున్న గత ఏడాది నల్ల తామర తీవ్రంగా రైతులు నష్టపోయారు. వైరస్ వ్యాధులు కూడా దెబ్బ తీసింది. కారణంగా నష్టం కావడంతో వాతావరణ ఆధారిత బీమా కింద పరిహారం చెల్లించామన్నది అధికారుల వాదన అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల్లో ఎంత నష్టపోయారు ఎంత భీమా మంజూరు చేశారనే అంశాలను ప్రదర్శించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తున్నామన్నారు.

## కందుకూరు అంగన్ వాడి స్కూల్‌కి తాళాలు

### నిరసన వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



**అనంతపురం (జనస్వరం) :** మండలంలోని కందుకూరు గ్రామంలో ఉన్న అంగన్ వాడి స్కూల్ కి తాళాలు వేసి గ్రామ ఎస్‌సి కాలనీ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. స్థానికుల వివరాల ప్రకారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ అబివృద్ధి సంస్థ ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్‌ను 233226 నెంబర్‌తో 06 డిసెంబర్ 2021న జారీ చేశారు. ఈ నోటిఫికేషన్‌లో ఎస్సీ, ఎస్టీ హాబీటేషన్స్‌లో ఉండు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అప్లై చేసుకోవడానికి వీలుందన్నారు. చట్టం ప్రకారం అన్ని అర్హతలు ఉన్న ఎస్సీ నిరుద్యోగ యువత ఈ పోస్టులకు అప్లై చేసుకున్నామన్నారు. కానీ చట్టానికి వ్యతిరేఖంగా ఎస్‌సి పరిధిలో ఉన్న అంగన్ వాడీ కేంద్రానికి ఎస్‌సి అభ్యర్థులను కాకుండా బీసీ అభ్యర్థులను నియమించారన్నారు. ఈ వ్యవహారమంతా స్థానిక వైసీపీ నాయకుల కనుసన్నుల్లోనే జరిగిందని అంటున్నారు. గత ఏళ్లుగా ఎస్సీ పరిధిలో ఉంటున్న ఈ అంగన్ వాడి కేంద్రానికి ఇతర కులాల వారిని నియమించడం ద్వారా మాకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ పై అధికారులు వచ్చి సమస్యకు పరిష్కారం అందించేవరకూ తాళాలు తీయబోమన్నారు. పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. త్వరలోనే కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, అలసత్వం వహిస్తున్న అధికారుల మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు. ఈ విషయం తెలుసుకున్న కుడేరు సీడీపీఓ కార్యాలయం నుండి ఒక అధికారి వచ్చి ఎస్సీ కాలనీ ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా కాలనీ వాసులు నిరసనను ఆపకపోవడంతో, పై అధికారులకు సమస్యను తీసుకెళ్తానని ఆమె చెప్పారు.

## సీబీఐ దత్తపుత్రుడికి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత ఉందా ??? : రాజంపేట జనసేన నాయకులు



**రాజంపేట (జనస్వరం) :** రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైయస్సార్ పంట బీమా కార్యక్రమంలో సీబీఐ దత్తపుత్రుడు మాట్లాడుతూ రైతుల కోసం తమ ప్రభుత్వం ఎంతో చేస్తుందని చెప్తున్నారు. గడప గడపకి జగన్ ప్రభుత్వం అని ఆ తర్వాత, బస్సు యాత్ర అని అవన్నీ తుస్సుమన్న దంతో ప్రజలను ఎదుర్కొనే దమ్ము లేక ఏదో ఒక కార్యక్రమం పేరుతో పవన్ కళ్యాణ్‌ని దత్తపుత్రుడు అర్హత లేదు అంటూ విమర్శిస్తున్నారు. ఒక రూపాయి ముఖ్యమంత్రికి అక్రమాస్తుల కేసులో ఎప్పుడు బైల్ రద్దు అవుతుందో తెలియక ప్రతి శుక్రవారం కోర్టుల చుట్టూ తిరుగుతూ ప్రభుత్వం ప్రభుత్వం తప్పిదాలను ప్రశ్నిస్తున్న వారిపై తప్పుడు కేసులు పెడుతూ అరాచక పాలన చేస్తున్న జగన్‌కు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండే అర్హత ఉందా ?? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వానికి జనసేన పార్టీ తరపున సూటిగా కొన్ని ప్రశ్నలు సంధిస్తున్నామన్నారు.

1. గతంలో విత్తనాల ధర, ఎరువుల ధర, ప్రస్తుతం వైసీపీ అధికారంలో వచ్చాక వాటి ధరల వ్యత్యాసం అయినా తెలుసా?

2. రైతుల మీద ప్రేమ అని చెప్పే ప్రభుత్వం పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పగలరా ? పోలవరం ఈ నాటికి పూర్తి అయి ఉంటే ప్రతి సంవత్సరం రాష్ట్రంలో వేల కోట్ల ఆదాయాన్ని అందించే పంటలకు నీటిని అందించే అవకాశం ఉండేది? అలాకాక రివర్స్ టెండరింగ్ పేరుతో రైతుల పొట్ట కొట్టారు.

3. పండిన పంటకు గిట్టుబాటు ధరలు అందడం లేదు. రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు ఆలస్యం చేయడంతో రైతు భరోసా కేంద్రాలలో సగానికి సగం దొరకి రైతులు అమ్ముకోవాల్సిన పరిస్థితిని తీసుకువచ్చి రైతులు నష్టపోయే చేసే ప్రభుత్వం వైఎస్సార్ ప్రభుత్వం కాదా ?

4. వేలాది మంది కౌలు రైతులు ప్రతి సంవత్సరం ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కనీసం వారి కుటుంబానికి అండగా ఉండకపోగా సామాన్య మండల కింద చిత్రీకరించి వారిని అవమానించింది ఈ ప్రభుత్వం కాదా ?

5. అన్నమయ్య ప్రాజెక్టు ద్వారా నష్టపోయిన రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవెర్చకుండా వరదల్లో వచ్చిన ఇసుకను రైతుల పొలాలలో నుంచి తీయడానికి కనీసం ఎలాంటి ప్రయత్నాలు కూడా వైసీపీ ప్రభుత్వం చేయడం లేదు. ఇదేనా వైసీపీ ప్రభుత్వానికి రైతుల మీద ఉన్న ప్రేమ ? అని ప్రశ్నించారు.

ఇపుడు ప్రభుత్వం రైతుల కోసం పంట బీమా తీసుకొస్తున్నామని చెప్తే ఆంధ్రప్రదేశ్ రైతులు అమాయకులు కారన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు బాల సాయి కృష్ణ, కడప జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ పంతులు, క్రియాశీలక కార్యకర్తలు హరి నంద్యాల, పోలిశెట్టి శ్రీనివాసులు, చంగల్ రాయుడు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రైతుల ఆత్మహత్యల్ని పట్టించుకోకపోగా అవమానిస్తున్నారు

- జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 3 వేల మంది రైతులు చనిపోయారు.
- సీఎం సొంత నియోజకవర్గంలో రైతుల ఆత్మహత్యల్ని మించి దౌర్భాగ్యం ఏముంది
- భరోసా కరవైన రైతులకు అండగా నిలిచేందుకే పవన్ కళ్యాణ్ యాత్ర
- 19వ తేదీన ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 80 రైతు కుటుంబాలకు సాయం
- జనసేన పార్టీ పది మందికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తుంది.
- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు... జనసేనపై నమ్మకంతో ఉన్నారు.
- గుంటూరు నగర జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**ప్రకాశం, (జనస్వరం) :** జగన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైదుల అత్మహత్యలను పట్టించుకోకపోగా... బాధ్యత గల స్థానంలో ఉన్న వాళ్ల ఆ రైతుల కుటుంబాలను అవమానించే రీతిలో మాట్లాడుతున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చెప్పారు. జగన్ రెడ్డి సీఎం ఆయిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో 13 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకోవడానికి మించిన దౌర్భాగ్యం ఏముంటుందన్నారు. ప్రభుత్వ విధానాలతో రైతులకు భరోసా కరువైన సమయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మేమున్నాం అంటూ వారికి అండగా నిలిదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతు భరోసా యాత్ర చేపట్టినట్టు తెలిపారు. ఇప్పటికే మూడు జిల్లాల్లో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను ఆదుకునే కార్యక్రమం పూర్తి చేసుకుని ఈ నెల 19వ తేదీన ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 80 మంది అత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు సాయం అందించబోతున్నట్టు తెలిపారు. శుక్రవారం గుంటూరులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ నగర అధ్యక్షులు వేరెళ్ల సురేష్ ఆధ్వర్యంలో నూతన నగర కమిటీకి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "రైతుల్ని ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితుల్లో ఇంటి పెదల్ని కొల్పొయిన కుటుంబాల్లో ధైర్యం నింపే విధంగా, ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్ర చేపట్టారు. అందుకోసం అందరికంటే ముందుగా అధ్యక్షుల వారీ స్వయంగా ముందుకు వచ్చి సొంత నిధుల నుంచి రూ.5 కొట్లు పార్టీకి విరాళంగా ఇచ్చారు. ఎల్లుండి పర్చూరులో జరిగే రైరు భరోసా యాత్రలో ఆ జిల్లాలో సాగు కష్టాల నేపధ్యంలో ఆత్మహత్యకు పాల్పడిన 80 మంది కుటుంటాలకు పవన్ కళ్యాణ్ రూ.లక్ష చొప్పున సాయం అందచేస్తారు. కొంద మంది సమాజాన్ని విచ్చిన్నం చేసి విధంగా యువతను రెచ్చగొడుతుంటే, జనసేన పార్టీ మాత్రం పది మందికీ ఉపయోగపడే విధంగా పని చేస్తుంది. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆయన సొంత జిల్లాలోనే 132 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వారిని పరామర్శించే దిక్కులేదు. వారి దగ్గరకు వెళ్లి వారిని పరామర్శించేవారు లేరు.

**జగన్ ముఖ్యమంత్రిగా పని చేసే అర్హత కోల్పోయారు.**

'రైడుల కష్టాలు పట్టించుకోని జగన్ రెడ్డి సీఎంగా పని చేసే అర్హత కోల్పోయారు. ప్రస్తుతం ప్రజలు ఒక మంచి రాజకీయ ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ మీద ప్రజల్లో ఆదరణ, అబిమానం ఉన్నాయి. అందులో ప్రతి కార్యకర్త భాగస్వాములయ్యే విధంగా పని చేయాలి. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. గుంటూరు జిల్లాలో పార్టీకున్న బలం, పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని పని చేస్తున్న వ్యక్తులకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ ఆమోదంతో చక్కటి కమిటీ ఏర్పాటు చేసుకున్నాం. పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఇచ్చే విధంగా కార్యవర్గాన్ని ఏర్పాటు చేశాం. కార్పోరేషన్ ఎన్నికల్లో మొత్తం డివిజన్లు పోటీ చేయకపోయినా ఇద్దరు కార్పోరేటర్లుగా విజయం సాధించారు. ప్రజలు మనపైన నమ్మకంతో ఉన్నారు అన్నదానికి అది ఓ సంకేతం. ప్రతి డివిజన్‌లో అందర్నీ కలుపుకుపోయే విధంగా కార్యవర్గం పని చేయాలి. పార్టీ నిర్మాణం సుదీర్ఘ ప్రయాణం. అది తెలుసుకుని అవగాహనతో ప్రతి ఒక్కరు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలి. ఒక్కో క్రియాశీలక సభ్యుడు 100 మందిని ప్రభావితం చేసే విధంగా ముందుకు వెళ్లాలి. పార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. రాజకీయంగా కూడా అదే విధంగా ముందుకు వెళ్లాలి. అందరినీ సమన్వయం చేసుకుని పని చేసి వారికే అసెంబ్లీ టిక్కెట్లు వస్తాయి. ప్రతి ఒక్కరు నిజాయితీగా పని చేసి పార్టీ జెండా మోయాలి. అందర్నీ కలుపుకుని వెళ్లాలి. నాయకత్వాన్ని బాధ్యతతో స్వీకరించి ముందుకు వెళ్లాలి. ఏ వ్యక్తిని పార్టీకి దూరం చేయవద్దు. పొత్తులు, సీట్ల రాజకీయాలు పక్కన పెట్టి అంతా పని చేయండి. జనసేన పార్టీకి కచ్చితంగా భవిష్యత్తులో మంచి రోజులు రాబోతున్నాయి. వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు ఉంటాయి. క్రియాశీలక సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. ప్రతి బూత్ వద్ద నిలబడి ఎన్నికలు చేసేలా నిలబడాలి.

**నిరసనలు శాంతియుతంగా ఉండాలి**

సికింద్రాబాద్ సంఘటనను జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నాం. నిరసన కార్యక్రమాలు శాంతియురంగా, బలంగా జరగాలి. అవి హింసను ప్రోత్సహించే విధంగా, ప్రజల్ని ఇబ్బంది పెట్టి విధంగా ఉండరాదన్నారు.

**గుంటూరు నగరంలో జనసేన సందడి**

అంతకు ముందు పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి బయలుదేరిన నాదెండ్ల మనోహర్ని గుంటూరు నగరంలో జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ వాహనశ్రేణితో అనుసరించి సందడి చేశారు. మంగళ్ దాస్ నగర్ వద్ద కాళికామారకు ప్రత్యేక పూజలు, నిర్వహించారు. అక్కడి నుంచి పాదయాత్రగా బయలుదేరి పార్టీ నూతన కార్యాలయానికి చేరుకున్నారు. ఉదయం 11 గంటల సమయంలో పార్టీ గుంటూరు. నగర నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కళ్యాణం శివ శ్రీనివాస్, చిల్లపల్లి శ్రీనివాస్, వద్రాణం మార్కండేయబాటు, సయ్యద్ జిలానీ, నయూబ్ కమాల్, బేతపూడి విజయశేఖర్, బి.రవికాంత్, నగర, జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# పర్చూరు కౌలు రైతు సభకు పోలీసుల అడ్డంకులు



మాదాసు మురళీ

**ప్రకాశం (జనస్వరం) :** పర్చూరు జనసేన నాయకులు మాదాసు మురళీ మాట్లాడుతూ జనసేన పార్టీ కౌలు రైతుల కన్నీటి వేదన తెలుసుకొని 19వ తేదీ పర్చూరులో రైతు కుటుంబాలకు భరోసా కల్పించేందుకు సభ ఏర్పాటు చేస్తే ఆ సభకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ తనతో పాటు కార్యకర్తలు సిద్ధం అవుతున్న తరుణంలో నేను ఊరిలో లేను అని ఫోన్ చేసింటే పోలీసులకు తెలిపిన కూడా పోలీసులు మా ఇంటికి వచ్చి ఇంట్లో మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సభకి వెళ్ళనివ్వకుండా చూడాలని లేనిచో ఇబ్బందులు ఎదుర్కొంతావ్ అని భయపెట్టడం చూస్తుంటే ఈ ప్రభుత్వం ఎంతకైనా తెగిస్తుందని పేర్కొన్నారు. పర్చూరులో జరిగే సభకు సీఎం జగన్‌కి మన స్ఫూర్తిగా ఆహ్వానం పలికామని, రైతులను అవహేళనగా మాట్లాడం సరికాదన్నారు. ఒకసారి వచ్చి చూస్తే ఆ కౌలు రైతులు ఎన్ని కష్టాల్లో ఉన్నారో ఎంత మంది ఆత్మహత్యలు చేసుకున్నారో తెలుస్తుందన్నారు. జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను కార్యక్రమంనకు పోకుండా ఆడ్డుకోవాలని ఆలోచించిన సమయంలో కనీసం 10 శాతం కౌలు రైతుల సమస్యలపై దృష్టి పెట్టిన వారు ఆత్మహత్యలకు పాల్పడేవారు కాదన్నారు. ఈ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా కౌలు రైతుల, ప్రజాసమస్యలను పరిష్కరించకపోతే ఎటువంటి పోరాడటాలు చేయడానికైనా పార్టీ కార్యకర్తలు వెనుకడబోరని హెచ్చరించారు.

# పర్చూరు కౌలు రైతు భరోసా యాత్రను విజయవంతం చేయండి




ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్

**ప్రకాశం, (జనస్వరం) :** ఈ నెల 19న ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గంలో జరగబోయే పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్రను విజయవంతం చేయాలని ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ జనసేన నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ పాదయాత్రలో కౌలు రైతులను అన్నీ విధములుగా అందుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కౌలు రైతులను విస్మరించినట్లు తెలిపారు. వారికీ భరోసాగా రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయలు జనసేన తరపున ఆర్థిక సాయం చేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, దానిలో భాగంగా ఈ నెల 19న ఉమ్మడి ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గంలో పర్యటిస్తారని, పర్చూరు ఎస్‌కేపీఆర్ డిగ్రీ కాలేజీలో వేదికను ఏర్పాటు చేశారు. అక్కడ పవన్ కళ్యాణ్ కౌలు రైతు కుటుంబాలకు లక్ష రూపాయల చెక్కులను అందజేస్తారని, రానున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలపడం ఖాయమన్నారు. అలానే అధికారంలో రాగానే కౌలు రైతు కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని తెలియజేశారు. మార్టూరు రాజుపాలెం జంక్షన్ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ఘన స్వాగతం పలకటానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అలానే అధినేత పవన్ కళ్యాణ్ యాత్రను జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన ఉప్పుగూడెం గ్రామస్తులు




**దెందులూరు (జనస్వరం) :** నియోజకవర్గంలోని, ఉప్పుగూడెం గ్రామంలో కొఠారు ఆదిశేషు నేతృత్వంలో చేపట్టిన జనంలోకి జనసేన కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారు. ఉప్పుగూడెం గ్రామంలో జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నడవడానికి ఊరు ఊరంతా సిద్ధంగా ఉందని, అందుకు చిహ్నంగా కొఠారు ఆదిశేషు సమక్షంలో పార్టీలోకి చేరుతున్నామని ఆ ఊరి నాయకు లు పేర్కొన్నారు. కొఠారు ఆదిశేషు వాళ్ళకు జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదిశేషు మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో చేపట్టిన జనంలోకి జనసేనకు అనూహ్య స్పందన లభిస్తుందని, వెళ్ళిన ప్రతీ గ్రామంలోనూ నాయకులు పార్టీలో చేరడం శుభసూచికమని, దెందులూరు నియోజకవర్గంలో ఈసారి ఎగరబోయేది జనసేన జెండానే అని స్పష్టం చేసారు. ఇంటిటికి వెళ్ళి మ్యానిఫెస్టో ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యేలా వివరిస్తూ పార్టీ సిద్ధాంతాలను బలంగా జనంలోకి తీసుకెళ్తున్నామని, జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజుగ్లాసు ను ప్రజలు నిరంతరం గుర్తుంచుకోవాలనే ఉద్యేశంతో ఇంటిటికి గాజుగ్లాసుని ఇచ్చి, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. జనసేనకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ మార్పుకు సూచన అని, ముందు ముందు మరింత వేగంతో ప్రజల్లోకి పార్టీని తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు తిరుపతి వాసు, పూజారి సీతారాం, పరసా వెంకటధర్మతేజ, నిమ్మన రవికుమార్, ఉజ్జు నాగరాజు, ఇప్పిలి రవి, నేతి రామకృష్ణ, ఇంటూరి కృష్ణ, అక్కి నాయుడు, సాయితేజ, భార్గవ్ మరియు ఉప్పుగూడెం నుండి గరికిపాటి సునీల్, గరికిపాటి కొండలు, అంబటి నాగరాజు, గరికిపాటి శ్రీనివాసరావు, భక్తాటి శేఖర్, పసుపులేటి రమేష్, శరత్, ఫణి, మహేష్, సురేష్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థికసాయం



**రాజోలు (జనస్వరం) :** రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం శృం గారపాడు కాలనీకి చెందిన జనసైనికులు పరస సత్యానారాయణకి రెండు కిడ్నీలు పాడైపోయాయి. వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న తన గురించి తెలుసుకుని గుడపల్లి గ్రామానికి చెందిన జన సేన వార్డ్ నెంబర్ అడబల నాగేశ్వరరావు గారు జనసేన కార్యకర్తలు కోసాన వీరబాబు, ఉలిశెట్టి శ్రీను, కటికిరెడ్డి శ్రీను కలిసి వారికి 5000 రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేయడం జరిగింది. సహాయం చేసే దాతలు ఎవరైనా ఉంటే వారికి సహాయం చేయవలసిందిగా గూడపల్లి జనసేన వార్డ్ మెంబర్ అడబల నాగేశ్వరావు కోరుతున్నారు.

## ప్రతి రైతుకు వ్యవసాయ భీమా చెల్లించాలి

### కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్



**కదిరి (జనస్వరం) :** కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి ప్రతి రైతు ఖాతాలో వ్యవసాయ బీమా డబ్బులు పడతాయి అని చెప్పి మీట నొక్కి వెళ్ళిపోయాడు. కానీ ఇక్కడ వాస్తవంగా చాలా మంది రైతులకు బీమా సొమ్ము వారి ఖాతాలో జమ కాలేదు. దానికి పలు కారణాలు చెప్తున్నారు. కానీ వాస్తవానికి వ్యవసాయ అధికారుల తప్పిదాల వల్ల వారు వైసీపీ కార్యకర్తలు, నాయకుల మాటలు విని చాలా మంది రైతులకు ఈ క్రాప్ చేయకపోవడం, దానివల్ల వారి ఖాతాలో వ్యవసాయ బీమా డబ్బులు పడలేదు. ఉదాహరణకు కదిరి మండలంలోని చిప్పలమడుగు గ్రామంలో వాలంటీర్ కు, వారి అమ్మగారికి తప్ప ఇంక గ్రామంలో ఏ రైతు ఖాతాలో కూడా డబ్బులు జమ కాకపోవడం దీనికి నిదర్శనం. కాబట్టి ఇలాంటి ఎన్నో తప్పులు జరిగిపోయాయి. సకాలంలో వర్షాలు రాక, వర్షాలు వచ్చిన అవి అదును దాటిపోయిన తర్వాత రావడం, దానివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. కావున ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వ అధికారులు జరిగిన తప్పులను సరిదిద్ది వ్యవసాయ భీమా డబ్బులు ప్రతి రైతు ఖాతా లో జమచేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### పర్చూరు కౌలు రైతు సభకు వెళ్లకుండా

## జనసేన నాయకులకి పోలీసుల నోటీసులు



**ప్రొద్దుటూరు (జనస్వరం) :** ప్రొద్దుటూరు జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీను స్టేషన్ కు తీసుకువెళ్ళి నోటిసులు ఇచ్చిన టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఇబ్రహీం. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకాశం జిల్లా పర్చూరు నియో జకవర్గంలో చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్రకు వెళ్లాల్సిన కడప జిల్లా జన సైనికులను అక్రమ అరెస్టుల పేరుతో అడ్డుకోవడం హేయమైన చర్య అని అన్నారు. జనసైనికుల ఇంటి వద్ద, ఫోన్ ద్వారా, రోడ్ల పైన ఎక్కడపడితే అక్కడ పట్టుకుని స్టేషన్కు తీసుకెళ్ళి యాత్రకు వెళితే అక్రమ కేసులు పెడతామని నోటీ సులు జారీ చేయడం సిగ్గుచేటన్నారు. కళ్యాణ్ గారు చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర అంటే ఎందుకు ప్రభుత్వానికి అంత భయం ప్రజాస్వామ్యంలో అక్రమ అరెస్టులు పేరుతో ప్రజా సమస్యలపై పోరాడుతున్న జనసేన పార్టీని జనసైనికులను ఆపలేరని తెలిపారు.

### కడపలో..



**కడప (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గంలో చేపట్టిన విషయం తెలిసిందే. సదరు యాత్రకు కడప జిల్లా నుండి ప్రకాశం జిల్లాలో జరిగే యాత్రకు జనసైనికులు ఎవరు వెళ్ల నివ్వకుండా, పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. జనసేన పార్టీ నగర అధ్య క్షుడు మాలే శివాకి చిన్న చౌకు పోలీసులు నోటీసు ఇవ్వడం జరిగింది. ఇలా నోటీస్ ఇవ్వడంపై జనసైనికులు అంతా రాష్ట్ర ప్రభుత్వం పైన తీవ్రమైన విమ ర్శలు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రాన్ని పరిపాలించడానికి చేతకాక ఇలా అక్రమ నోటీసులు ఇస్తూ పోలీసుల చేత బెదిరిస్తున్నారు. ప్రకాశం జిల్లా లో జరిగే పవన్ కళ్యాణ్ యాత్రకు రాష్ట్ర నలుమూలల నుంచి కూడా పెద్ద ఎత్తున జనసైనికులు అందరూ పాల్గొంటారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేత కాని దద్దమ్మ పనులు మానుకోవాలి.

## ప్రభుత్వం స్పందించటం లేదు... మీరైనా సాయం చేయండి

- నాదెండ్ల మనోహర్‌కి కౌలు రైతు కుటుంబం వేడుకోలు
- మూడేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు పెద్దిదోయిన ఆంజనేయులు
- సాయం కోసం అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగిన కుటుంబ సభ్యులు
- జనసేన సాయం అర్థిస్తూ విన్నపం
- తప్పకుండా ఆదుకుంటామని నాదెండ్ల మనోహర్ హామీ



**ప్రకాశం, (జనస్వరం) :** "మా తండ్రి పెద్దిటోయిన ఆంజనేయులు కౌలు రైతు... మిర్చి, పత్తి వేశారు. వ్యవసాయంలో నష్టాలు వచ్చి అప్పుల పాలై, ఆ అప్పులు తీర్చే దారి లేక ఆత్మహత్య చేసుకున్నారు. 2019లో ఆయన ఆత్మహత్య చేసుకుంటే అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగాం. స్థానిక ఎమ్మెల్యే దగ్గర నుంచి ప్రజా ప్రతినిధులందరికి వినతి పత్రాలు ఇచ్చాం. ఎవరూ పట్టించుకోలేదు' అని గుంటూరు జిల్లా, అమరావతి మండలం, లింగాపురం గ్రామానికి చెందిన కౌలు రైతు పెద్దిబోయిన ఆంజనేయులు కుటుంబ సభ్యుల ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం గుంటూరులో నాదెండ్ల మనోహర్‌ని కలిసి తమ బాధలు చెప్పుకొన్నారు. ఆ రైతు భార్య మల్లేశ్వరి, కుమారుడు తిరుపతిరావు వచ్చి కలిశారు. వారు తమ వేదన చెప్పుకొంటూ "ఇప్పటికీ సాగు కోసం చేసిన అప్పులు తీరుస్తూనే ఉన్నాం. ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతులకు, ఇస్తామన్న రూ. 7 లక్షల సాయం అందించాలని మొర పెట్టుకున్నాం. అప్పటి నుంచి ఆయన చేసిన అప్పులకు, వడ్డీలు చెల్లిస్తూ వచ్చాం. ఇంకా రూ. 4 లక్షలకు పైగా అప్పులు మిగిలాయి. రైతు కుటుంబానికి కష్టం వస్తే ఈ ప్రభుత్వం ఎలాగూ పట్టించుకోవడం లేదు. రైతుల్ని ఆదుకు నేందుకు రైతు భరోసా యాత్ర చేపట్టిన పవన్ కళ్యాణ్‌కి అయినా చెప్పి మాకు సాయం చేయిం చండి" అన్నారు. పవన్ కళ్యాణ్‌తో చెప్పి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. వారి ఇబ్బం దులు తెలుసుకున్న నాదెండ్ల మనోహర్ త్వరలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరగనున్న రైతు భరో సా యాత్ర సందర్భంగా పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఆ కుటుంబానికి, సాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రకాశం జిల్లా నుంచి జనసేనలోకి చేరికలు

**ప్రకాశం, (జనస్వరం) :** జిల్లాలో పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్రకు ముందు జిల్లాకు చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు. కొండపి నియోజకవర్గం నుంచి అధికార వైసీపీకి చెందిన సుమారు 40 మంది పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరంతా కొండెపి మండలం కట్టవారి పాలెం, టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెంలకు చెందిన వారు. పార్టీ గుంటూరు జిల్లా కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో వీరందరికీ నాదెండ్ల మనోహర్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీరంతా పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, జిల్లా కార్యదర్శి మేడా రమేష్‌ల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. విజయ్ కుమార్, అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, వీర మహిళా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు శ్రీదేవి, కొండెపి మండలాధ్యక్షులు యనమద్దిని విశ్వ, టంగుటూరు మండలాధ్యక్షులు కందుకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో కౌలు రైతు భరోసా యాత్రపై దిశానిర్దేశం**

అంతకు ముందు ప్రకాశం జిల్లాలో పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్ర నేపథ్యంలో ఆ జిల్లాకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో నాదెండ్ల మనోహర్ సమావేశం అయ్యారు. అధ్యక్షుల వారి పర్యటనకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. సభా ఏర్పాట్లు, రూట్ మ్యాప్‌పై చర్చించారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకత్వం అంతా కలసికట్టుగా సభను విజయవంతం చేసేందుకు సహకరించాలని సూచించారు.

**ప్రకాశం జిల్లా కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్ విడుదల**

అనంతరం గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రకాశం జిల్లా కౌలు రైతు భరోసా యాత్ర గోడ పత్రికలను నాదెండ్ల మనోహర్ విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాకు చెందిన రాష్ట్ర జిల్లా నాయకులు, వివిధ నియోజకవర్గాల ఇంధార్జులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

### నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్



**నెల్లూరు, (జనస్వరం) :** పెంచిన విద్యుత్ బిల్లులు మొదలు ఖర్చులన్నీ పెరిగిపోగా ప్రభుత్వం మద్దతు ఇచ్చి లాభసాటి ధర కల్పించక ఆక్వా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే పరిస్థితి ఉందని నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ తెలిపారు. ఎంతో కష్ట నష్టాలకు ఓర్చి ఆక్వా సాగు చేస్తే కనీస గిట్టుబాటు ధర రాక రైతులు ఆవేదన చెందుతున్నారు అంటూ జిల్లా ఆక్వా రైతులు చెన్నారెడ్డి మనుక్రాంత్‌ని సంప్రదించారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను వినతిపత్రం రూపంలో ఆయనకు ఇచ్చారు. వినతిపత్రంలోని ముఖ్యాంశాలు

ఆక్వా రైతుల సమస్యలు

1. సీడ్ నాణ్యత కలిగి ఉండాలి. (ప్రభుత్వ పరిధిలో)
2. ఫీడ్ ధరలు అదుపులో ఉండాలి.
3. కెమికల్స్ ధరలు విపరీతంగా పెంచారు. ధరలు అదుపుచేయాలి.
4. కరెంటు ధరలు రకరకాల కండీషన్లు పెట్టు పెంచుతున్నారు.

(1)ఎలక్షన్ ముందు ఒక్క యూనిట్ ధర 1.50 పైసలు ( 24 గంటలు ) అని చెప్పిన ప్రభుత్వం..ఇప్పుడు రూటు మార్చి 40 హెచ్‌పీకి కంటే ఎక్కువ వాడితే 4 రూపాయలు యూనిట్ ధర అని చెప్తుంది.

(2) ఆక్వారంగం ముఖ్యంగా కరెంటు మీద ఆధారపడి ఉంటుంది. కరెంటు కోతలు భారీగా పెరిగాయి. అవి తగ్గించాలి.

5. ఇన్ని కష్ట నష్టాలకు ఓర్చి కల్చర్ వేస్తే పట్టుదల అప్పుడు రకరకాల కౌంట్ పేరు చెప్పి రైతులను మోసం చేస్తున్నారు. రైతులకు లాభసాటి ధర కల్పించాలి.
6. గత ప్రభుత్వం రైతులకు ఏరియేడర్లు, జనరేటర్ సబ్సిడీ ఇచ్చేది. ఈ ప్రభుత్వం నిలుపుదల చేసింది.
7. డీజిల్ రేట్లు, కరెంటు రేట్లు, పిల్లల రేట్లు, మేత రేట్లు, మందుల రేట్లు, పెంచిన ప్రభుత్వం..రొయ్యల ధరలు మాత్రం పెంచలేదు.

మనుక్రాంత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో ఏ రంగం అభివృద్ధికి నోచుకోలేదని సరైన వసతులు, ఆర్థిక సౌకర్యాలు ఏర్పాటు చేయటంలో ప్రభుత్వం విఫలమైంది. రైతులు, ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం సాధించిన అభివృద్ధి శూన్యం. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని సమస్య సాధించేవరకు జనసేన తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## అచ్చుతాపురం గ్యాస్ లీకేజ్ ఘటనపై దర్యాప్తు నివేదికను బహిర్గతం చేయాలి

**విశాఖపట్నం, (జనస్వరం) :** అచ్చుతాపురం బ్రాండిక్స్‌లో సీడ్స్ కంపెనిలో జరిగిన గ్యాస్ లీకేజ్ ఘటనపై దర్యాప్తు నివేదికను బహిర్గతం చేయాలని పీఏసీ సభ్యులు గాజువాక ఇంచార్జి కోన తాతారావు ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి ఇంచార్జి సుందరపు విజయకుమార్, చోడవరం ఇంచార్జి పీవీఎస్ఎన్ రాజు, విశాఖ ఉత్తర ఇంచార్జి పసుపులేటి ఉషా కిరణ్‌లతో కలసి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికార్లను కలిశారు. ఈ సందర్భంగా సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఈ ఘటన పై కలెక్టర్‌ని కలవండి మేము ఏమి చేయలేమని చేతులు ఎత్తేశారన్నారు. ప్రజల ప్రాణాలు అంటే అసలు ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదని ఆరోపించారు. ఆ కంపెనిలో పనిచేస్తున్న ఉద్యోగులకే కాకుండా పరిసరా గ్రామల ప్రజలకు కూడా ఆ విష వాయువు ఎక్కడ నుండి వచ్చింది అసలు అది ఏ వాయువు అని తెలియక నేటికి చాలా భయపడుతున్నారన్నారు. ఆనాడు జరిగిన ఘటనలో బాధితులైన ఉద్యోగులకు ఏవిధమైన భరోసా ఇవ్వకుండా కంపెనీతో ప్రభుత్వం కుమ్మక్కైంది అన్నారు. ఏ ప్రాంతంలోనైనా కంపెనీలు, ఉపాధి అవసరమే కానీ ఆయా కంపెనీలు ఉద్యోగుల ప్రాణాలకు సరైన రక్షణ చర్యలు, కనీస వేతనాలను అమలు పర్చేలాగ చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. ఈ ఘటనకు భాద్యులయిన వారిపై చర్యలు తీసుకొనే వరకు జనసేన పార్టీ పోరాడుతుందని చెప్పారు.

